## 7న జహీరాబాద్‌లో జాబ్ మేళా


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**జహీరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** అక్టోబరు 7వ తారీఖున పట్టణంలోని శెట్కార్ ఫంక్షన్ హా ల్‌లో బిబి పాటిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంపి బిబి పాటిల్ నేతృత్వంలో జాబ్ మేళాను నిర్వహి స్తున్నట్లు బిఆర్ఎస్ నాయకులు, దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యులు షేక్ ఫరీద్ తెలిపారు. జాబ్ మే ళాకు సంబంధించిన కరపత్రాన్ని శుక్రవారం ఎంపి బిబి పాటిల్ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్క రించా రు. ఈ సందర్భంగా బిబి పాటిల్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. 10వ తరగతి నుంచి పిజిని పూర్తి చేసుకున్న అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరై అవకాశాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. జాబ్ మేళాలో 50కి పైగా కర్మాగారాలు పాల్గొంటున్నట్లు వివరించారు. బిఆర్ఎస్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, గంగాధర్ పాటిల్, మన్సన్ ఖాన్ పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## టాడీ కార్పోరేషన్ ద్వారా నీరా కేఫ్‌లు నడపాలి : ఆశన్నగౌడ్

**జోగిపేట, సెప్టెంబర్ 29,ప్రభాతవార్త:** నీరా కేఫ్‌లను టాడీ కార్పోరేషన్ ద్వారా నిర్వహించాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్నగౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం జోగిపేటలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ నీరా కేఫ్‌లను టూరిజంశాఖకు అప్పగించటంతో వారు వాటి నిర్వహ ణనకు ఓపెన్ బిడ్డింగ్ వేయటం సమంజసం కాదన్నారు. ఈ కేఫ్‌లను మొదట్లో లాభదాయకంగా ఉండగా, వీటి నిర్వహణను టూరిజంశాఖకు అప్పగించారని ఆయన తెలిపారు. కాగా, ప్రస్తుతం నీరా కేఫ్‌ల నిర్వహణకు కేవలం గౌడ కులస్తులకు మాత్రమే ఇవ్వాలని కోరినప్పటికీ, టూరిజంశాఖకు అప్ప గిస్తే లాభదాయకంగా నడుస్తుందనే ఉద్దేశంతో వారికి అప్పగించారని, కానీ ప్రస్తుతం వీటి నిర్వహణకు టూరిజంశాఖ టెండర్లు పిలవటం సరైందికాదన్నారు. ఈ టెండర్ ప్రక్రియ వల్ల నీరాతో వివిధరకాల వస్తువుల ఉత్పత్తులు చేసేవారు ఎవరైనా నీరా కేఫ్‌లను దక్కించుకునేలా టెండర్లు పిలుస్తున్నారని, దీనివల్ల గీత కార్మికులకు అన్యాయం జరుగుతుందని తెలపారు. ఈ విషయంలో పురనాలోచించి టాడీ కార్పోరేషన్ ద్వారా నీరాకేఫ్‌ల నిర్వహణ జరిపేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# రూ.300 కోట్లతో ఆయిల్‌ఫామ్ కర్మాగారం

- రైతులకు అదాయం-యువతకు ఉపాధి
- జిల్లాలో 50 వేల ఎకరాల లక్ష్యం
- నేడు ఆయిల్‌ఫామ్ కర్మాగారా పనులు ప్రారంభించనున్న మంత్రులు నిరంజన్‌రెడ్డి, హరీష్‌రావు


ఆయిల్‌ఫామ్ కర్మాగార నమూన చిత్రం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం అయిల్ ఫామ్ సాగు ప్రోత్సా హిస్తున్న నేపథ్యంలో సిద్దిపేట జిల్లా లో 50 వేల ఎకరాలలో అయిల్ ఫామ్ సాగుకు లక్ష్యంగా మంత్రి హరీష్‌రావు ఎప్పటికప్పుడు సాగుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. గత రెండు యేండ్ల క్రితమే సాగుకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే జిల్లాలో 3 వేల మంది రైతులు 11 వేల ఎకరాల్లో అయిల్‌ఫామ్ సాగు చేస్తున్నారు. రైతుల సౌకర్యార్థం నంగునూర్ మండల పరిధిలోని నరె ్మట గ్రామం లో 62 ఎకరాల్లో 300 కోట్లతో మంత్రి హరీష్ రావు చొరవతో అయిల్ ఫెడ్ అధ్వర్యంలో ఫామ్ అయిల్ కర్మాగారం ఏర్పాటు చేస్తున్నారు. గత సంవత్స రంలోనే ఫ్యాక్టరీ ఏర్పాటుకు శంకుపన చేయగా నెల 30న వ్యవసా యశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, అరోగ్య, అర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు చేతుల మీదుగా పనుల ప్రారంభ ఒకు భూమి పూజ చేయనున్నారు.
కొత్త శకంకు నాది పడుతుంది

**కొనసీమగా మారనున్న సిద్దిపేట ప్రాంతం**

వరి, మొక్కజొన్న, పత్తి పంటలే తప్ప ప్రత్యామ్నాయ లేని ప్రాంతంగా ముద్ర పడిన సిద్దిపేట కొత్త శఖంకు నాది పడు తుంది. రైతుల్లో అత్మవిశ్వాసం కలిగించేందుకు ఈ ప్రాం తంలోనే ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని మంత్రి హరీష్‌రావు సంకల్పించారు. అయిల్‌ఫామ్ సాగుతో సిద్దిపేట ప్రాంతం కొనసీమగా మారనుంది. జిల్లాలో మూడు నర్సరీల్లో 10 లక్షల అయిల్‌ఫామ్ మొక్కలు అందుబాటులో ఉంచారు. వచ్చే నాలుగు యేండ్లల్లో 50 వేల ఎకరాల్లో సాగే లక్ష్యం గా ముందుకు సాగుతున్నారు.ఈ యేడు 14 వేల ఎకరాల్లో మొక్కలు నాటడడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. అయిల్ ఫామ్ కర్మాగారం ఏర్పాటుతో 2 వేల మందికి ఉపాధి లభించనుంది. సిద్దిపేటతో పాటు జనగాం,యాదాద్రి-భువనగిరి, కరీంనగర్, సిరిసిల్ల అయిల్‌ఫామ్ సాగు చేసే రైతులు గెలలను ఇక్కడికే తరలించనున్నారు. అయిల్‌ఫా మ్ కర్మాగారం నిర్మించుకోవడం గొప్ప చరిత్ర అని మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. జిల్లాలో అయిల్‌ఫామ్ సాగుతో రైతులకు ఎంతో మేలు లాభం జరుగుతుందన్నారు.

**చింతమడకలో బీసీ గురుకుల పాఠశాల భవనం ప్రారంభోత్సవం**

సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చింతమడకలో బీసీ గురుకుల పాఠశాల శాశ్వత భవన నిర్మాణానికి మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా ఈనెల 30న ప్రారంభోత్స వం చేయనున్నారు. రూ.10 కోట్లతో గురుకుల పాఠశాల శాశ్వ త భవన నిర్మాణం చేపట్టనున్నారు.


సీసీ కెమెరాల్లో రికార్డు అయిన దృశ్యం

## బంగారం అభరణాల పాలిషింగ్ పేరుతో మోసం

**-మహిళను నమ్మించి ఆరు తులాల బంగారం అపహరణ**

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్29 ప్రభాతవార్త:** పట్టపగలు ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు, బంగారు, వెండి, రాగి వస్తువులను కడుగుతామని మహిళను నమ్మించి ఆరు తులాల బంగారు నగలతో ఉడాయించిన సంఘటన పెద్దశంకరంపేటలో శుక్రవారం చోటు చేసుకుంది. బాధితుల వివరాల ప్రకారం తిరుమ లాపూర్ కాలనీకి చెందిన బి. రూప నివాసానికి ఒక వ్యక్తి సుఖిత అనే కంపెనీలో సేల్స్ రిప్రజెంటీవ్‌గా పనిచేస్తానని చెప్పి తన వద్ద ఉన్న ఫౌడర్‌తో బంగారం, వెండి, రాగి వస్తువులను కడగడం ద్వారా అవి మెరుస్తాయని నమ్మించాడు. ముందుగా రాగి, వెండి పట్టగొలుసులను పాలిషింగ్ చేశారు. తరువాత ఇంట్లో ఉన్న రూప తో పాటు అత్తమ్మ మంగమ్మను కూడా నమ్మించి బంగారాన్ని కూడా కడిగి ఇస్తానని చెప్పి వారి వద్ద ఉన్న పుస్తెల తాడు, చంద్రహారం మూడున్నర తులాలు, కమ్మలు 8 మాసాలు తీసుకొని ఇంట్లో గ్యార్క్‌పై నీళ్ళు ఉంచి అందులో కొద్దిగా పసుపు, ఫౌడర్‌తో పాటు బంగారాన్ని వేసినట్టు నటించాడు. 15 నిమిషాల తరువాత అందులో నుండి తీయాలని చెప్పి బంగారంతో బయటకు వచ్చా డు. అంతకుముందు బైక్‌తో మరో వ్యక్తిని ఇంటి వద్ద ఉంచాడు. బయటకు రాగానే ఇద్దరు కలిసి బంగారంతో పారిపోయారు. అనంతరం ఇంట్లో ఉన్న మహిళలు గిన్నె తెరిచి చూడగా అందులో బంగారం కనిపించలేదు. వెంటనే బయటకు వచ్చి వారిని చూడగా వారు బైక్‌పై పరారయ్యారు. దొంగలు పారిపోతున్న దృశ్యాలు సీసీ కెమెరాల్లో కనిపించాయి. ఈ మేరకు బాధితురాలు రూప తన భర్త అనిల్‌తో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం 18వేలు ఇవ్వాలి
### సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు


తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆశా వర్కర్లు

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త ః** ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం 18వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి. నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమ్మె లో భాగంగా 5వ రోజు గురువారం పటాన్‌చెరు తహశీల్దార్ కార్యా లయం వద్ద ధర్నా చేశారు. అనంతరం తహశీల్దార్ భాస్కర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. ఆశా వర్కర్లకు పనిభారం విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు. ఫిక్స్‌డ్ వేతనం 18 వేలు నిర్ణయించి, అమలు చేయాలని అన్నారు. ప్రస్తుతం వారికి 9వేల పారితోషకం వస్తుందన్నారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని వచ్చే వేతనాలు కుటుంబ పోషణకు సరిపోవడం లేదని వాపోయారు. ఆశా వర్కర్లకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. వారికి హెల్త్ కార్డులు, ప్రమాదభీమా సౌకర్యం 5 లక్షలు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కింద 5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం అనేక సందర్భాల్లో విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో సమ్మెకు వెళ్లడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని ఈసందర్బంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు గీతా, హైమావతి, వైష్ణవి, వీరమని, సరిత, లక్ష్మీ ఇతరులు పాల్గొన్నారు.

## దత్తగిరి ఆశ్రమలో పెద్దప్పగారి జయంతి వేడుకలు

**ఝరాసంగం, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** మండలంలోని బర్దీపూర్ గ్రామంలోని శ్రీ దత్తగిరి ఆశ్రమంలో శుక్రవారం శ్రీశ్రీశ్రీ దత్తగిరి మహారాజ్ (పెద్దప్పగారు) నాగేంద్ర య్యస్వామి 101వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద్దప్పగారి జన్మ దినాన్ని పురస్కరించుకుని ఆశ్రమాన్ని అందంగా ముస్తాబు చేసి హోమాలు, ్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం పెద్దప్పకు నిర్వహించిన డోలా రోహణం కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి భగవత్ కూభా, రాష్ట్ర ఎస్సీ కార్పోరే షన్ చైర్మన్ వై నరోత్తంలు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆశ్రమానికి చేరుకున్న అతిథులకు ఆశ్రమ వేద పాఠశా విద్యార్థులు రాజగోపురం వద్ద పూర్ణకుం భంతో స్వాగతం పలికారు. ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ వైరాగ్య శిఖామణి అవదూత గిరి మహారాజ్ (అప్పగారు), డాక్టర్ మహంత్ సిద్దేశ్వర నందగిరి మహారాజ్‌ల ఆధ్వర్యంలో నిరారడంగా జయంతి ఉత్స వాలు కొనసాగాయి. ఆశ్రమానికి చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఆశ్రమ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ అల్లాడి వీరేశం, రంజోల్ రాచయ్యస్వామి, కవులు అంజయ్య, కుంకుమ నర్సింహస్వామి, మాజీ జడ్పీటిసి సభ్యులు పండరి, మాజీ సర్పంచ్ శంకర్, జి నర్సింలు, గోపాల్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


దత్తగిరి ఆశ్రమంలో పూజలు చేస్తున్న కేంద్ర మంత్రి భగవత్ కూభా


రామాయంపేటలో స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాజర్షి షా

## ఝాన్సిలింగాపూర్‌లో కలెక్టర్ పర్యటన

**రామాయంపేట,సెప్టెంబరు 27,ప్రభాతవార్త:** రామాయంపేట మండలలోని ఝాన్సిలింగాపూర్ గ్రామాల్లో శుక్రవారం కలెక్టర్ రాజర్షి షా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఝాన్సిలింగాపూర్‌లో ఓటర్ లిస్టును పరిశీలించి వివరా లను తెలుసుకోవడంతో పాటు పోలింగ్ బూత్‌ల ఏర్పాటుకు గాను ఎంపిక చేసిన గదులను పరిశీలించారు. ఈ నెల 2న రామాయంపేటలో ప్రారంభోత్స వానికి మంత్రి వస్తున్న నేపథ్యంలో ఆర్డీవో కార్యాలయం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాలను పరిశీలించారు. మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికిగాను శంఖుస్థాపనకు సంబంధించి మున్సిపల్ చైర్మన్ జితెందర్‌గౌడ్‌తో మాట్లాడారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ బూత్‌ల నిర్వాహణకు గాను గదులను కలెక్టర్ పరిశీలించారు. మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మీ, సహకార సంఘం చైర్మన్, బాదే చంద్రం, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ సరాపు యాదగిరి, తహసీల్దార్ రజని, మున్సిపల్ కమీషనర్ ఉమాదేవి, పంచాయతీ రాజ్ స్థానిక డీఈ పాండురంగారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు వెంట ఉన్నారు.

## మంత్రి చొరవతో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జిల్లా అభివృద్ధి
### జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ


జడ్పీ స్థాయి సంఘం సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ రోజాశర్మ

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** రాష్ట్ర అర్థిక,అరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జిల్లా అభివృద్ధి జరుగుతుం దని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా పరిషత్ స్థాయి సంఘం సమావేశం నిర్వహించారు. సమావేశంలో వ్యవసాయం, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమం, సాంఘీక సంక్షేమం, విద్య, వైద్యం తదితర అంశాలపై చర్చించారు. అనంతరం అమె మాట్లాడుతూ జిల్లాలో ఎరువుల కొరత రాకుండా రైతులు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. టమాట, మిర్చి వంటి నారు, విత్తనాలను మార్కెట్‌లో డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు రూ. లక్ష రుణ మాఫీ చేయడం జరిగిందని సమాచారాన్ని రైతులకు అందించాలన్నారు. అయిల్‌ఫామ్ సాగు లక్ష్యాలను త్వరగా చేరుకోవాలన్నారు. జిల్లాలో రెండో విడత గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలని అధికారులను అదేశించారు. ఉపాధి హామీ పనులను సక్రమంగా పూర్తి చేసేలా ఉపాధి హామీ అందరికీ కల్పించేలా చర్యలు తీసుకోవాలని సం బంధితశాఖ అధికారులకు సూచించారు. గ్రామాల్లో పారిశుద్య పనులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మన ఊరు మన బడి పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. వ్యవసాయంలో నూతన సంస్కరణ తీసుకువచ్చి పరిశోధన చేసి అంతర్జాతీయ స్థాయిలో గుర్తించబడిన స్వామినాథన్ మరణం పట్ల సభ్యులు మౌనం పాటించి నివాళులర్పించారు. సమావేశంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, జడ్పీ సీఈవో, సభ్యులు కవిత లక్ష్మీ, సుధాకర్‌రెడ్డి, భూక్య మంగ, మంగమ్మ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్ష నేతలు సడక్ బంద్ సక్సెస్

- గంటపాటు జాతీయ రహదారిపై రాస్తారోకో
- ఎక్కడికక్కడే నిలిచిపోయిన వాహనాలు


రోడ్డుపై బైటాయించి నిరసన వ్యక్తం చేస్తున్న జెఏసి నాయకులు

**చేర్యాల, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త**

చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని శుక్రవారం జేఏసి నాయకులు తలపెట్టిన సడక్ బంద్‌ను జేఏసి, అఖిలపక్షాల ఆధ్వర్యంలో విజయవంతం చేశారు. మండంలోని ము స్త్యాల గ్రామంలో,కొమురవెల్లి మండలం మర్రిముచ్చా ల, స్థానిక పాతబస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై జేఏసి, అఖిలపక్షాల నాయకులు, ప్రజలు బైఠాయించి సుమారు గంట పాటు పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. అనం తరం వారు మాట్లాడుతూ చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ గత కొన్ని ఏండ్లుగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. అధికార పార్టీ నాయ కులు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేయకపోతే ఈ ప్రాంత ద్రోహులుగా మిగిలిపోతారని మండిపడ్డారు. వెంటనే ప్రభుత్వం రెవెన్యూ డిజన్‌గా ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు.గంటసేపు రోడ్డుపై రాస్తారోకో చేస్తున్న జేఏసి,అఖిలపక్షాల నేతలను పోలీసులు అరెస్టులు చేసి చేర్యాల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో జేఏసి, అఖిలపక్ష నాయకులు అందె అశోక్, బూరుగు సురేష్, బొమ్మగోని అంజయ్య, రాళ్ళబండి నాగరాజు, మ ద్దూరు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కామిడి రమణారెడ్డి, బుట్టి సత్యనారాయణ,దాసరి ప్రశాంత్, కౌన్సిలర్ లింగం, తాడెం ప్రశాంత్, బిజ్జరాము, బండకింది అరుణ్, సనవాల ప్రశాంత్, పోతుగంటి రామదాసు, అం బాల బుచ్చిరాములు, రాగుల శ్రీనివాస్‌రెడ్డి, పోలోజు శ్రీహరి, ఆముదాల నర్సిరెడ్డి, పోతుగంటి ప్రసాద్, బస్వ గళ్ళ సిద్దయ్య, ఆముదాల రంజిత్‌రెడ్డి, చింతల మల్లేశం, అంబటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

**అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు**

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని రెవెన్యూ డివిజ న్ జేఏసి నాయకులు అన్నారు. శుక్రవారం జేఏసి నాయ కులు తలపెట్టిన సడక్ బంద్‌కు పిలుపునేపథ్యంలో నాయ కులను ముందస్తు పోలీసులు అరెస్టు చేసి కొమురవెల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.అరెస్టు అయిన వారు ఆము దాల మల్లారెడ్డి, ఆగంరెడ్డి, డాక్టర్ రామగళ్ళ పరమేశ్వర్, కొమ్ము నర్సింగరావు, గద్దల మహేందర్ తదితరులను ముందుస్తు పోలీసులు అరెస్టు చేశారు.

**రెవెన్యూ డివిజన్ ఆకాంక్షను విస్మరిస్తే ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం చెబుతారు**

**కొమురవెల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అకాంక్షను ప్రభుత్వం విస్మరిస్తే బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలే గుణం పాఠం చెబుతారని జెఏసి నాయకులు అముదాల మల్లారెడ్డి, పుర్మా అగంరెడ్డి, తడక లింగం, మిట్టపల్లి నారాయణలు హెచ్చరించారు. అక్రమ అరెస్టులు చేసి జెఏసి నాయకులను పోలీసు స్టేషన్‌లో ఉంచిన ప్రజలు సహకారంతో సడక్ బం ద్ విజయవంతమైందన్నారు. శుక్రవారం సిపిఎం, బిజెపి, కాంగ్రెస్, టిడిపి,సీపీఐ నాయకులు, ప్రజలతో కలిసి దుద్దెడ జనగామ ప్రధాన జాతీయ రహదారిపై మండల పరిధిలోని మర్రిముచ్చాల వద్ద సడక్ బంద్ నిర్వహిం చారు. రోడ్డుపై బైటాయించడంతో వాహనాలు రో డ్డుపై ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. చేర్యాలను రెవెన్యూ డివిజ న్‌గా ప్రకటించాలంటూ నాయకులు నినాదాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం చేర్యాల ప్రజల అకాంక్షను పట్టిం చుకో వడం లేదన్నారు. రోజుల తరబడి దీక్షలు కొనసా గించిన ప్రభుత్వానికి పట్టింపు లేదంటున్నారు. ప్రజల అకాంక్షలను పట్టించుకోకుంటే రాబోయే రోజుల్లో కాలగర్భంలో కలుస్తారని హెచ్చరించారు. అందోళణ విషయం తెలుసుకున్న చేర్యాల సీఐ సత్యనారాయణరెడ్డి, కొమురవెల్లి ఎస్ఐ నాగరాజు అందోళన కారుల వద్దకు చేరుకొని సడక్ బంద్‌ను విరమింపజేశారు. కార్యక్రమంలో జెఏసి, వివిధ పార్టీల నాయకులు బద్దిపడగ కిష్టారెడ్డి, మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా డైరెక్టర్ తేలు ఇస్తారి, దండ్యాల లక్ష్మారెడ్డి, నర్రా మహేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వంగ కిష్టారెడ్డి, పుల్లం బిక్షపతి, జంగని రవి తదితరులు పాల్గొన్నారు. సడక్ బంద్ కార్యక్రమంలో పాల్గొనకుండా జెఏసి నాయకులను అరెస్టు ముందస్తుగా కొమురవెల్లి పోలీసు స్టేషన్‌కు తరలించారు.


రోడ్డుపై బైటాయించి నిరసన వ్యక్తం చేస్తున్న జెఏసి నాయకులు

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**దుబ్బాక, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** దుబ్బాక మండల పరిధిలోని బల్వాంతపూర్ గ్రామానికి చెందిన ఎల్లయ్య (55) దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్‌లో చేపల వేటకు వెళ్లి ప్రమాద వశాత్తు నీటిలో మునిగి మృతి చెం దిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. దుబ్బాక ఎస్ఐ గంగారాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బల్వాంతపూర్ గ్రామానికి చెందిన చెప్యాల ఎల్లయ్య చెల్లాపూర్‌లోని చెరువులో చేపలు పట్టడానికి గురువారం వచ్చినట్లు తెలిపారు. ఈ క్రమంలో ప్రమాద వశాత్తు కాలిజారిపడి చెరువులో మృతి చెందారు. భార్య చెప్యాల కనకవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఉరి వేసుకొని యువకుని ఆత్మహత్య

దుబ్బాక పట్టణ పరిధిలోని డబుల్ బెడ్ రూంలలో ఎం.డి.సాదిక్(21) అనే యువకుడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని అత్మహత్య చేసుకున్న సం ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. దుబ్బాక మండల పరిధిలోని హసన్‌మీరాపూర్ గ్రామానికి చెందిన సాదిక్ డబుల్ బెడ్ రూంలలో నివాసముంటున్నారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని అత్మహత్య చేసుకోవడంతో దుబ్బాక పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## టెట్‌ను మినహాయిస్తూ ప్రమోషన్లు ఇవ్వాలి
### టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వి. సంగయ్య, ప్రధాన కార్యదర్శి పి. వెంకట్రామిరెడ్డి

**మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్29 ప్రభాతవార్త:** టెట్‌ను మినహాయిస్తూ ప్రమోషన్లు ఇవ్వాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వి. సంగయ్య, ప్రధాన కార్యదర్శి పి. వెంకట్రామి రెడ్డిలు రాష్ట్ర ప్రభుత్వాన్ని శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయ నియామకాలకు, పదోన్నతులకు ఒకటి నుండి ఎనిమిదవ తరగతి వరకు బోధించే వారికి టెట్ పరీక్షను తప్పనిసరి చేస్తూ విద్యా హక్కు చట్టం 2010 ను అనుసరించి ఎన్‌సీటీఈ ద్వారా నిర్దేశించబడిందని, రాష్ట్ర ప్రభుత్వం 23-08-2010 నుండి ఉపాధ్యాయ నియామకాలకు టెట్ అర్హతను తప్పనిసరి చేసిందన్నారు. కానీ అంతకు ముందే నియామమై సర్వీసులో ఉన్న ఉపాధ్యా యులకు మాత్రము మినహాయిపునిస్తూ వచ్చిందని, 2010 నుండి 2021 వరకు ఎన్‌సీటీఈ నిబంధనల ప్రకారం టెట్ సాధించే అవకాశం ఉన్నప్పటికీ ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఎన్నడూ పదోన్నతులకు టెట్ పరీక్షను తప్పనిసరి చేయలేదన్నా రు. టెట్ అర్హత లేకుండానే 2012, 2015 లలో పదోన్నతులు ఇవ్వబడ్డాయని, అందువల్ల 2010 కి ముందు నియామకమైన ఏ ఉపాధ్యాయులు కూడా టెట్ పరీక్షను రాయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం 2010 కంటే పూర్వ నియామకం అయిన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మిన హాయింపు ఇస్తూ పదోన్నతులు యధావిధిగా కొనసాగించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వి. సంగయ్య, ప్రదాన కార్యదర్శి పి. వెంకట్రామిరెడ్డిలు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరా రు. కోర్టు ఉత్తర్వుల మేరకు తప్పనిసరి అయితే ఎన్‌సీటీఈ నుండి ఐదు సంవత్సరాల గడువును కోరాలని రాష్ట్ర ప్రభు త్వానికి విజ్ఞప్తి చేశారు.

## మున్సిపల్ సమావేశాన్ని బహిష్కరించిన కౌన్సిలర్లు
### ప్రజా సమస్యలను పట్టించుకోని చైర్‌పర్సన్, కమిషనర్


సమావేశమై వివరాలు తెలుపుతున్న కౌన్సిలర్లు

**చేర్యాల, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త**

చేర్యాల మున్సిపల్ చైర్‌పర్సన్, కమీషనర్ పలు సమస్యలపై కౌన్సిలర్లు తీర్మాణాలు చేసిన పట్టంచుకోవడం లేదని కౌన్సిలర్లు శుక్రవారం సమావేశాన్ని బహిష్కరించినట్లు తెలిపారు. అనం తరం వారు మాట్లాడుతూ వార్డుల్లో అనేక సమస్యలు ఉన్నా యని తెలిపిన వారు పట్టించుకోవడం లేదని, ఇప్పటికి 2సార్లు సమావేశాన్ని బహిష్కరించారని తెలిపారు. చైర్‌పర్సన్, కమీషనర్ పట్టణ అభివృద్ధికి సహకరించడంలేదని వారన్నారు. వార్డుల్లో ఉన్న సమస్యలను పరిష్కరించకపోవడంతో ప్రజల్లో తిరగలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. హరితహారం మొక్కల్లో కూడా భారి కుంభకోణం జరిగినట్లు కమీషనర్‌పై ఆరోపణ చేశారు. సమావేశాన్ని బహిష్కరించిన వారిలో నిమ్మ రాజీవ్‌రెడ్డి, మంగోలు చంటి,ఆడెపు నరేందర్,సురేష్,చెవిటి లింగం, పచ్చిమడ్ల సతీష్,తార, లీల, కనకవ్వ,ఇన్నమ్మ, జూబేదా ఖాతుం పాల్గొన్నారు.

కమీషనర్ రాజేంద్రకుమార్‌ను వివరణ కోరగా...కౌన్సిలర్లు మీటింగ్ హాలులోకే రాకుండా సమావేశాన్ని బహి ష్కరించారని అనడం సరైంది కాదని తెలిపారు. కౌన్సిలర్లు ఏవై తే సమ స్యలు చెబుతున్నారో అవి నియమనిబంధనల ప్రకారం నిధులు మంజూరు ఉంటుందని కొన్ని తీర్మాణాలు చేయగానే పరిష్కారం కావని తెలిపారు. హరితహారం మొక్కలకు సంబం ధించి ఎలాంటి నగదు బదిలీ జరుగలేదు కనుక కుంభకోణం ఎలా జరిగినట్లు అవుతుందని ఆయన వివరణ తెలిపారు.



దీక్షలో పాల్గొన్న రజకులు

## చాకలి ఐలమ్మ స్ఫూర్తితో రెవెన్యూ డివిజన్ కోసం పోరాడుతాం

**చేర్యాల, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త** చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధించేంతవరకు పోరాడుతామని రజక సంఘం అధ్యక్షుడు తుమ్మలపల్లి సంజీవులు, ప్రధాన కార్యదర్శి బస్వరాజు యాదగిరి అన్నారు. రెవెన్యూ డివిజన్ సాధనకై చేస్తున్న దీక్షలు శుక్రవారం 19వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షలో పట్టణ రజక సంఘం సభ్యులు నాయకులు కూర్చోగా జేఏసి నాయకులు కండువాలు కప్పి దీక్షను ప్రారంభించారు. దీక్షలో సంఘం సభ్యులు శనిగారి మల్లయ్య, గుడ్ల చంద్రం, తుమ్మలపల్లి శ్రీనివాస్, రాచకొండ శ్రీనివాస్, పాపిగారి శ్రీనివాస్, శనిగారి విష్ణువర్ధన ్, శనిగారి రాములు, తుమ్మలపల్లి సత్తయ్య, యాదయ్య, రాచకొండ కృష్ణ, అంజయ్య, రవి, శ్రీకాంత్, నరేష్, రాకేష్, నరసింహులు, భాస్కర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.
ఫోటోరైటప్/5,గాయపడిన విద్యార్థునితో తండ్రి శ్రీనివాస్

## విద్యార్థిని చితకబాధిన ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి



గాయపడిన విద్యార్థితో తండ్రి శ్రీనివాస్

**చేర్యాల, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త** ఓ విద్యార్థున్ని ఉపాధ్యాయుడు చితకబాధిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పట్టణంలోని గురుకుల బాలుర పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న హర్షవర్ధన్ అనే విద్యార్థున్ని ఆర్ట్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న వేదాంత చారి అనే ఉపాధ్యాయుడు సుమారు 10రోజుల క్రితం చితకబాధడంతో ఆలస్యంగా కుటుంబసభ్యులకు తెలియడంతో శు క్రవారం పాఠశాలకు వచ్చిన వారు ఆం దోళనకు దిగారు. ఉపాధా య్యుడు బాలుడిని మెడపై స్కేల్‌తో కొట్టడంతో విద్యార్థికి గాయాలయ్యాయని తెలిపారు. భయాందోళనకు గురైన విద్యార్థి ఇప్పటి వరకు ఎవరికి చెప్పకుండా రెండు రోజులుగా జ్వరం రావడంతో పాఠశాలకు వచ్చిన తండ్రికి విద్యార్థి తెలిపాడు. అంతే కాకుండా విద్యా ర్థులను బూతులు తిడుతున్నారని విద్యార్థులు ఆరోపించారు. ఉపాధ్యా యుడు వేదంతా చారిని వివరణ కోరగా .....తను నా మనవడిలాంటి వాడని తనను నేను కొట్టలేదు, తిట్టలేదని నాపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు.

### నేడు దళిత బంధు పథకంపై అవగాహన సదస్సు

**సగారెడ్డి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ పట్టణంలోని హెచ్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో శనివారం ఉదయం 11 గంటలకు దళితబం దు పథకంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి హాజరవుతారని కార్యాలయ వర్గాలు తెలిపారు. దళితబంధు అవగాహన కార్యక్రమానికి ఆయా మండలాల్లోని ఎంపీపీలు, జడ్పీటీసీలు, రైతుబంధు అధ్యక్షులు, పార్టీ అధ్యక్షులు, సర్పం చ్‌లు, ఎంపీటీసీలు, లబ్ధిదారులు తదితరులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## నియోజకవర్గంలో అన్ని డివిజన్లను అభివృద్ధి కృషి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త**

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లను అభివృద్ధి పరిచేం దుకు శాయశక్తుల కృసి చేస్తానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. శుక్రవారం కూకట్‌పల్లి డివిజన్ పరిధిలో దాదాపు 3కోట్ల రూపాయలతో కూడిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పోరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మౌలిక వసతులు కల్పించేందుకు కోట్లాది రూపాయల నిధులతో అన్ని డివిజన్లను అభివృద్ధి పరచడం జరిగిందన్నారు. కూకట్‌పల్లి డివిజన్‌లో కూడా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని, మిగిలిపోయిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ గోవర్ధన్, డిఈ బాలకృష్ణ, ఏఈ శివప్రకాష్, వర్క్ ఇన్స్‌పెక్టర్ సూర్య, డివిజన్ అధ్యక్షుడు సంతోష్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, కూకట్‌పల్లి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొట్టు విష్ణు, గడిల ప్రభాకర్‌రావు, యాదగిరి, నర్సిమ, సాయిగౌడ్, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లంబోదరుడి ఆశీస్సులు డివిజన్ ప్రజలపై ఉండాలి

### కార్పోరేటర్ రోజాదేవి రంగారావు

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త**

ఆదిభగవానుడైన లంబోదరుడి ఆశీస్సులు వివేకానందనగర్ డివిజన్ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని డివిజన్ కార్పోరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు పేర్కొన్నారు. వివేకానందనగర్ డివిజన్ పరిధిలో రామకృష్ణ నగర్‌లో ఏర్పాటు చేసినటువంటి వినాయక మండపానికి కార్పోరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు శుక్రవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాచర్ల భద్రయ్య, నాయకులు మోజేష్, డివిజన్ అధ్యక్షులు కె.మధు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న నిమజ్జన వేడుకలు

**కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త**

కూకట్‌పల్లి నియోజకవర్గంలో గత తొమ్మిది రోజులుగా వినాయక నవరాత్రి ఉత్స వాల సందర్భంగా పలు ప్రాంతాల్లో జరిగిన నిమజ్జన వేడుకల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు. కూకట్‌పల్లి, కెపిహెచ్‌బి కాలనీ, బాలాజీనగర్, మూసాపేట్, బోయిన్‌పల్లి డివిజన్‌లలో గల మండపాలను సందర్శించడంతో పాటు నిమజ్జన వేడుకల్లో పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద నిమజ్జనం సందర్భంగా కమిటీ సభ్యులతో కలిసి నృత్యాలు చేశారు. వినాయక నవరాత్రి సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలందరికీ వినాయకుడు శుభాశీస్సులు అందించి వారు వచ్చే సంవత్సరం వరకు సుఖసంతోషాలతో ఉండాలని వడ్డేపల్లి రాజేశ్వరరావు భగవంతున్ని కోరుకున్నారు.

## నేడే హుండీ లెక్కింపు

**కంటోన్మెంట్,ఁసెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** గణపతి దేవాలయంలో శని వారం హుండీ లెక్కింపు జరగనున్నట్లు ఆలయ ఈఓ వినోద్ తెలిపారు. ఈ హుండీ లెకి ్కంపులో ఆలయ ధర్మకర్తలు, భక్తులు పాల్గొంటారని ఆయ న తెలిపారు.

### మెడిబడ్డీ ప్రచారం హార్ట్ యువర్ ఓన్ హార్ట్

ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతదేశపు అతిపెద్ద డిజిటల్ హెల్త్‌కేర్ ప్లాట్‌ఫారమ్ అయిన మెడిబడ్డీ వ్యక్తులను తమ గుండె ఆరోగ్యం గురించి ఆలోచించుకోవడానికి ఒక క్షణం కేటాయించమని ఆహ్వా నిస్తుంది. ప్రతి ఒక్కరినీ హార్ట్ యువర్ ఓన్ హార్ట్ ప్రోత్సహిస్తుంది. ఈ ప్రచారం వ్యక్తులు తమ గుండె ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆరో గ్యకరమైన హృదయానికి తగిన జీవనశైలి ఎంపికలను చేయాలని కోరుతుంది.

# పాతక్రాప్‌లోన్ రిన్వల్ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలి

### కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** రైతులకు రుణ మాఫీ, కొత్త రుణాలు పాత క్రాప్ లోన్ రిన్వల్ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లాలోని బ్యాంకు, వ్యవసాయ అధికారులతో రైతుల రుణ మాఫీ ప్రక్రియ కొత్త రుణాల పంపిణీపై జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్‌తో కలిసి నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడారు. బ్యాంకుల వారిగా పెండింగ్‌లో ఉన్న రైతు రుణమాఫీ నగదును వేగంగా రైతులకు అందజేయాలని బ్యాంకర్లకు సూచించారు. జిల్లాలో 1,72,592 మంది రైతులకు గానూ 1321 కోట్లు మంజూరు కాగా 81,237 మంది రైతుల ఖాతాల్లో రుణమాఫీ 440, 18 కోట్లు ఖాతాల్లో జమ చేశారని తెలిపారు. 59712 మంది రైతులు 343.39 కోట్ల నగదు రూపంలో రైతుల వారి ఖాత నుంచి తీసుకోవడం జరిగిందన్నారు. సెర్ప్‌లో, మెప్మా పరిధిలో బ్యాంకు లీంకెజిలో వేగంగా పూర్తి చేయాలన్నారు. అహార ఉత్పత్తి పిఎంఎఫ్ఎంఈ పరిధిలో గల 87 యూనిట్లు వేగంగా పూర్తి చేయాలన్నారు. ట్రైకర్ లోన్ పెండింగ్‌లో ఉన్న 10 రుణాలు, 118 ఎస్సీ కార్పోరేషన్ రుణాలను క్యాంపులు నిర్వహించి వారంలోపు పూర్తి చేయాలన్నారు. సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సత్యజిత్, డిఎఓ శివప్రసాద్, డిఆర్డీఏ పిడి. జయదేవడ్ అర్యా, ఎస్‌బిఐ, వికాస్, ఎపిజివిబి అర్ఎం ఉదయ్ కిరణ్, బ్యాంకు రిజనల్, మెప్మా, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ఛైర్మన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ఛైర్మన్‌కు ఘన సత్కారం

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :**

ఉమ్మడి మెదక్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ఛైర్మన్‌గా మరో యేడాది పాటు బాధ్యతలు స్వీకరించిన పోచబోయిన శ్రీహరి యాదవ్‌ను శుక్రవారం జిల్లా కేంద్రంలోని సిద్దిపేటలో జిల్లా పశువైద్యాధికారి జి.జగత్‌కుమార్‌రెడ్డి, వివిఎస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డిల అధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. అలాగే సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ హమాలీ సంఘం అధ్వర్యంలో సిద్దిపేటలో పట్టణంలోని పత్తి మార్కెట్ యార్డులో జిల్లా వ్యవసాయ మార్కెట్ హమాలీ సంఘం గౌరవ అధ్యక్షులుగా కొనసాగుతున్న పోచబోయిన శ్రీహరి యాదవ్‌ను మరో మారు ఉమ్మడి మెదక్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ఛైర్మన్‌గా యేడాది పాటు నియామకం కావడంతో జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ హమాలీ సంఘం అధ్యక్షులు బండారు నరసింహులు అధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం చేస్తాం : దాసరి కళావతి



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న దృశ్యంల

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి మధ్యాహ్నభోజన కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిఐ టీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు, శ్రామిక మహిళ జిల్లా కార్యదర్శి దాసరి కళావతి డిమాండ్ చేశారు. మధ్యాహ్నభోజన కార్మికులకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కలెక్టరేట్ ఎదుట కార్మికు లు అందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అమె పాల్గొని మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించి పెంచిన వేతనాలు చెల్లించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు ఇవ్వకపోవడంతో కార్మికులు బయట లక్షలాది రూపాయల అప్పులు చేసి ఇబ్బందులకు గురువుతున్నారని తెలిపారు. కార్మికులకు రెండు జతల దుసుతలు, బీమా, పిఎఫ్ సౌకర్యం కల్పించడంతో పాటు గుర్తింపు కార్డులు, వంట పాత్రలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం కార్మికులతో చర్చిలు జరిపి సమస్యలు పరిష్కరించే వరకు సీఐటీయూ అండగా ఉండి పోరాటలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, నాయకులు అమ్ముల బాల్‌నర్సయ్య, మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్ బాలలక్ష్మీ, నాయకులు రాజమణి, శశిరేఖ, కనకలక్ష్మీ, భైరెడ్డి నీలారెడ్డి, భాషయ్య, పోశవ్వ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్‌లో అందించారు.

## ప్రమాదానికి గురైన కారులో చోరీ

**చిన్నశంకరంపేట,సెప్టెంబరు 27,ప్రభాతవార్త:** గత రెండు రోజుల క్రితం మండల పరిధి అంబాజీపేట శివారులో దట్టమైన పొగ మంచు కారణంగా ద్విచక్రవాహనం, కారు ఢీ కొన్న ఘటనలో అంబాజీపేటకు చెందిన చాకలి మదుకు తీవ్ర గాయాలైన విషయం విదితమే. ధ్వంసమైన వాహానాలను ప్రమాదం జరిగిన స్థలంలోనే రోడ్డు ప్రక్కనే ఉంచి మెదక్‌లోని ప్రవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వెళ్లారు. శుక్రవారం ఉదయం మెదక్ మండలం కోంటూరు గ్రామానికి చెందిన కారు వద్దకు డ్రైవర్ వెళ్లి పరిశీలించగా అందులోని బ్యాటరీ,ఎల్ఈడి డిస్‌ప్లేను గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారని, ఆకరు పైభాగాంను సైతం ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు. రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నారాయణ తెలిపారు.

### కారు డ్రైవర్‌పై.... సైతం

కారు డ్రైవర్ అజాగ్రత్త వల్లే మదుకు తీవ్ర గాయాలయ్యాయని క్షత గాత్రుడి తల్లి నర్సమ్మ తెలిపారు. ఈ మేరకు అతనిపై చట్టపరమైన చర్యలను తీసుకోవాలని శుక్రవారం నాడు పోలీసులకు ఫిర్యాదు చేసింది. నర్సమ్మ ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలు భాగస్వాములు కావాలి

### మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

**సంజీవరెడ్డి నగర్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త** ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం సనత్‌నగర్ డివిజన్‌లో పర్యటించి 2.84కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అనేక అభివృద్ధి పనులను చేపడుతుందన్నారు. ఆ పనులు సక్రమంగా జరిగే విధంగా స్థానిక ప్రజలు కూడా కొంత పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. గడచిన 60 సంవత్సరాలలో జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో జరిగిందని, నియోజకవర్గ ప్రజలు అందరికి తెలిసిందేనని అన్నారు. అనేక దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ, వాటర్ సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. పార్కులను కూడా ఎంతో అద్భుతంగా అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వివరించారు. కాలనీలు, బస్తీలు అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాలను ఒకే రీతిలో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఎల్ఐజిహెచ్‌లో ఉన్న ఇనుప విద్యుత్ స్థంబాలను తొలగించాలని స్థానికు లు మంత్రిని కోరగా, వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ కొలన్ లక్ష్మీ, డిసి జగన్, ఈఈ ఇందిర, ఎలక్ట్రికల్ డిఈ అమర్‌నాథ్, వాటర్ వర్క్స్ జిఎం హరిశంకర్, హార్టికల్చర్ డిడి శ్రీనివాస్, ఎఎంఓహెచ్ భార్గవ్, డివిజన్ బిఆర్ఎస్ కొలన్ బాల్‌రెడ్డి, నాయకులు ఖలీల్, సురేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పనులను త్వరగా పూర్తి చేయాలి

**చిన్నశంకరంపేట,సెప్టెంబరు 27,ప్రభాతవార్త:**

గ్రామాలలో మిగిలిపోయిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు డీఎల్పీవో రాజేంద్రప్రసాద్ తెలిపా రు.శుక్రవారం చిన్నశంకరంపేటలో పంచాయతీ కార్యదర్శుల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉన్నందున పూర్తి అయిన పనుల వివరాలు, గృహలక్ష్మీ పథకంలో అర్హులైన లబ్ధిదారుల వివరాలను పరిశీలించి నివేదిక సమర్పించాలన్నారు. ఇంటి పన్నుల బకాయిలను వసూలు చేయాలన్నారు. ప్రధాన రహదారి వెంట, పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాలలో మొక్కలను నాటాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో గిరిధర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం



గజగట్లపల్లిలో గణేషుని శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట,సెప్టెంబరు 27,ప్రభాతవార్త:** మండల పరిధి గజ గట్లపల్లిలో గణపతుల నిమజ్జన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గురువారం రాత్రి ప్రారంభమైన గణపతుల శోభాయాత్ర గ్రామ పురవిధుల గుండా యువతి యువకుల నృత్యాల నడుమ కొనసా గింది. శుక్రవారం అర్ధరాత్రి నిమజ్జనం చేపట్టనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రతి సంవత్సరం నిమజ్జన వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకుంటామని వారు తెలిపారు.

## మేరా మట్టి-మేరా దేశ్ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

**రామాయంపేట,సెప్టెంబరు 27,ప్రభాతవార్త:** స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు జరుపుకుంటున్న సందర్భంలో మేరా మట్టి-మేరా దేశ్ అనే ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ఆదేశానుసారం ప్రతి గ్రామ పంచాయతీ ముందు మేరా మట్టి - మేరా దేశ్ నానుడిపై విద్యార్థులతో ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు ర్యాలీగా గ్రామమంతా తిరిగి గ్రామ పంచాయతీ పరిసరాల్లో ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయవలసిందిగా గ్రామ పంచాయతీ కోనాపూర్ సెక్రటరి భాగ్యలక్ష్మీ తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలో సువిశాల భారతదేశంలోని ప్రతి చోట నుండి నాయకులు స్వాతంత్రోద్య మంలో పాల్గొన్నారని, కావున ప్రతి ఊరి నుండి తెచ్చిన మట్టితో వారి విగ్రహాలను తయారు చేసి వారికి నివాళులు అర్పించడానికి మట్టి తెప్పి స్తున్నట్లు ప్రధానమంత్రి తెలిపారు. ఈ ర్యాలీ కోనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బయలుదేరి ప్రాథమిక పాఠశాల ముందు నుండి గ్రామ పంచాయతీ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో పిజిహెచ్ఎం అయిత శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను సన్మానించిన పద్మశాలి సంఘం సభ్యులు

**దుబ్బాక, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఎన్నుకున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను అక్బర్‌పేట భూంపల్లి మండల పద్మశాలి సంఘం హైదరాబాద్ లోని తన కార్యాలయంలో బక్కి వెంకటయ్యను మర్యాదాపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆ తరువాత శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాళ్లరాజు, కడవేర్గు స్వామి, వంగరి వెంకటేశం, క్యాతం నగేష్, నవీన్ కుమార్, గుజ్జేటి బాలరాజు, తాళ్ల కరుణాకర్, వంగరి ఎల్లం, వంగరి కృష్ణహరి, తాళ్ల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు వెంటనే ఇవ్వాలి

**అడ్డగుట్ట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** అర్హత కలిగిన తమకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే అందజేయాలని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల బాధితులు డిమాండ్ చేశారు. శుక్రవారం మారేడ్‌పల్లిలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సముదాయం వద్ద శక్తి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగేష్ ముదిరాజ్ అధ్వర్యంలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ బాధితులు ఆందోళ చేశారు. గత ఆరు సంవత్సరాల కిందట తాము నివాసం ఉంటున్న ఇండ్లను ఖాళీ చేయించి నూతన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించిన ప్రభుత్వం తమకు ఇవ్వకపోవడంతో తాము కిరాయి ఇండ్లల్లో ఉంటు ఆర్థికంగా తీవ్ర ఇబ్బం దులు పడుతున్నట్లు తెలిపారు. ఇండ్ల నిర్మాణం పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నా తమకు కేటాయించడం లేదని తెలిపారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చర్యలు తీసుకొని నిజమైన లబ్దిదారులకు ఇండ్లు కేటాయించాలని కోరారు. తమకు న్యాయం చేయాలని, లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని బాధితులు స్పష్టం చేశారు. ఈ కార్యాక్రమంలో రాజ్‌గోపాల్, మహేందర్‌రెడ్డి, రఘు, శ్రీను, బషీర్, లక్ష్మీ, లావణ్య, చిట్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలి

### శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో చండీహోమం

**బేగంపేట సెప్టెంబరు29,ప్రభాతవార్త** సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో శుక్రవారం పౌర్ణమిని పురస్కరించుకొని చండీ హోమం నిర్వహించారు.ఈ హోమం పూజా కార్యక్రమానికి వంద మందికి పైగా భక్తులు పాల్గొని అమ్మ వారి ఆశీస్సులు పొందారు.ఈ హోమం పూజా కార్యక్రమంలో దేవస్థానం ఈ ఓ గుత్తా మనోహర్ రెడ్డి,చైర్మన్ రామేశ్వర్ ట్రస్ట్‌బోర్డు మెంబర్స్ భక్తులు పాల్గొన్నారు.



బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుతున్న ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

## స్వంత గూటికి చేరుకున్న నగరం గ్రామ సర్పంచ్ స్వరూప

**దుబ్బాక, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని నగరం గ్రామనికి చెందిన సర్పంచ్ అరుట్ల స్వరూప శ్రీనివాస్ రెడ్డి లు బిజెపి పార్టీకి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి మెదక్ ఎంపీ, దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా అరుట్ల స్వరూప మాట్లాడుతూ ఎమ్మెల్యే రఘునందన్ రావుతో ఎలాంటి అభివృద్ధి జరుగులేదని ఎంపీ ప్రభాకర్ రెడ్డి, సీఎం కేసిఆర్, మంత్రి హరీష్ రావు చొరువతోనే దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చేందుతున్నాయని విశ్వం సించే బిఆర్ఎస్ పార్టీలోకి రావడం జరిగింది అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపొందుతుదన్ని విశ్వంతోనే బిఆర్ఎస్ పార్టీలోకి చేరాడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో అక్బర్‌పేట భూంపల్లి మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు జిడిపల్లి రవి, పిఎస్‌సిఎస్ చైర్మన్ శెర్ల కైలాసం, ఆత్మ కమిటీ డైరెక్టర్ కిషన్, కూడవెల్లి రామాలింగేశ్వర స్వామి చైర్మన్ ఎలుకపల్లి స్వామి, మార్కెట్ కమిటీ జిడిపల్లి శ్రీనివాస్, జిడిపల్లి సురేష్, మండల డీలర్ సంఘం అధ్యక్షుడు అరుట్ల నారాయణ రెడ్డి నాయకులు చింతల కృష్ణ, పాతూరి శ్రీనివాస్ గౌడ్, దయాకర్ రెడ్డి, రామంచ్రంద్రం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఆహారపు అలవాట్లు, శారీరక వ్యాయామంతోనే గుండె జబ్బులు నివారణ

### ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సూర్యప్రకాష్ గుల్ల

**ధర్నాచౌక్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** మంచి ఆహారపు అలవాట్లు, క్రమం తప్పకుండా చేసే శారీరక వ్యాయామంతోనే గుండెజబ్బులు నివారిం చవచ్చునని ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సూర్యప్రకాష్ గుల్ల అన్నారు. శుక్రవారం ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ముషీరాబాద్‌లో పేషెంట్ కనెక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై డాక్టర్ సూర్యప్రకాష్ గుల్ల మాట్లాడుతూ మానవ శరీరంలో గుండె ఎంతో ప్రధానమైందని, ప్రతి ఒక్కరూ గుండె గురించి అవగాహన పెంచుకుని తగిన జాగ్రత్తలు పాటిస్తే గుండె జబ్బులకు దూరంగా ఉండ వచ్చునని సూచించారు. ప్రపంచంలో పెరిగిపోతున్న గుండె జబ్బులను దృష్టిలో పెట్టుకుని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 29న ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గుండె జబ్బుల నుండి కోలుకున్న రోగులను ఆయన శాలు వాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేర్ హాస్పటల్ ఉపాధ్యక్షులు రాజుచౌరే, డాక్టర్ మహ్మద్ అబ్దుల్ నఫే, కార్డియాలజిస్టులు డాక్టర్ జాన్ కిషోఫర్, డాక్టర్ సుజితకుమార్ త్రిపాఠి, డాక్టర్ వినోతే కుమార్, డాక్టర్ శ్రీలత, డాక్టర్ శిరీషరెడ్డి, డాక్టర్ అర్చన, డాక్టర్ మినాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ దేవాలయంలో ఘనంగా పూర్ణా హుతి పూజలు

**కంటోన్మెంట్,సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ స్టేషన్ సమీపంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ గణపతి దేవాలయంలో శుక్రవారం నిర్వ హించిన పూర్ణాహుతి పూజా కార్యక్రమాలకు మోండా డివిజన్‌కార్పోరేటర్ కొంతం దీపిక పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలయ చైర్మన్ ఓదెల సత్య నారాయణ, ఈఓ వినోద్, ధర్మకర్తలు ఎం.హన్మంత్ రావ్ యాదవ్, వినోద్, సాయి ప్రకాశ్, బిజెపి నాయకులు కొంతం నరేష్, వీరవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పేదలకు అన్నదాన కార ్యక్రమాన్ని నిర్వహించారు.

## బోయిన్‌పల్లి మార్కెట్‌ను సందర్శించిన కేంద్ర ప్రభుత్వ వ్యవసాయమార్కెట్ శిక్షణా అధికారులు

**కంటోన్మెంట్,సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధిగాంచిన బోయిన్‌పల్లిలోని అంబేద్కర్ వ్యవసాయ మార్కెట్‌ను శుక్రవా రం కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ మారె ్కట్ విభాగంలో ఎంపికైన ట్రైనింగ్ అధికారులు బోయిన్‌పల్లి మార్కెట్‌ను సందర్శించారు. మార్కెట్ ప్రాంగణంలోని వివిధ కూరగాయల వ్యాపార సముదాయాలను, బయో గ్యాస్‌ను సందర్శించారు. భారత ప్రధానీ నరేంద్ర మోడి,బోయిన్‌పల్లి మారె ్కట్‌లో నిర్వహించిన బయోగ్యాస్‌పై మాన్‌కీ బాత్‌ను ప్రశంసిం చినందుకు అందులో ఉన్న బయోగ్యాస్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ హారిక ఆనంద్ బాబు, కార్యదర్శి వెంకన్న, మార్కెట్ గౌరవ సభ్యులు బత్తుల నారాయణ, మీనా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### కంటోన్మెంట్‌లో బిఆర్ఎస్ విజయం తథ్యం : రంగ రవిందర్ గుప్త

**కంటోన్మెంట్,సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** వచ్చే అసెంబ్లీ ఎన్నికలో కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత బారీ మెజార్టీతో విజయం ఁసాధిఁస్తుందని 7వ వార్డుకు చెందిన తెలంగాణ ఉద్యమ నేత రంగ రవిందర్ గుప్త వ్యక్తం చేశారు. శుక్రవారం బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందితను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ నాయకులు పరశరామ్, నరి ్సంగ్ తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టు కాలనీలో రూ.1లక్ష75వేలు పలికిన గణపయ్య లడ్డూ

**నిజాంపేట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** నిజాంపేట మున్సిపల్ కార్పో రేషన్ పరిధి నివాస్ జర్నలిస్టుకాలనీలో కొలువుదీరిన గణనాథుని శోభ యాత్ర శుక్రవారం సాయంత్రం వైభవంగా జరిగింది. ఈసందర్భంగా నవరా త్రులు అత్యంత భక్తి శ్రద్దలతో పూజలందుకున్న గణపయ్య లడ్డూను వేలం వేయగా రూ,1లక్షా75వేల రూపాయలకు కాలనీకి చెందిన టేకుల సుధాకర్‌రెడ్డి దంపతులు దక్కించుకున్నారు. వారు మాట్లాడుతూ గణనా థుని లడ్డూను కైవసం చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నా రు. ఉత్సవ కమిటి సభ్యులు సుధాకర్‌రెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించి స్వామివారి లడ్డూను అందజేశారు. కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు అస్కాని మారుతీసాగర్, ఉపాధ్యక్షులు కొలెపాక వెం కట్, ఉద్దండపురం వెంకటేశ్‌గౌడ్, లాలయ్య, జగదీష్‌గుప్తా, నాగేంద్రచారి, మణికంఠ కాలనీవాసులు పాల్గొన్నారు.

## నేడు ఆలయంలో హుండీ లెక్కింపు :ఈ ఓ

**బేగంపేట సెప్టెంబరు29,ప్రభాతవార్త** సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో శనివారం ఉదయం గం 9లకు దేవస్థానంలో హుండీలో లెక్కింపు జరుగుతుందని, ఈఓ,చైర్మన్,ధర్మకర్తల మండలిస భ్యులు,భక్తుల సమక్షంలో హుండీ లెక్కింపు జరుగుతుందని ఈ ఓ తెలియజేసారు.



ఎంపీడీవో భారతిని సన్మానిస్తున్న సుదర్శన్‌గౌడ్

## నూతన ఎంపీడీవో భారతికి ఘన సన్మానం

శివ్వంపేట, సెప్టెంబర్29 ప్రభాతవార్త: శివ్వంపేట మండలానికి నూతనంగా నియమితులైన మండల అభివృద్ధి అధికారిణి ఎస్. భారతిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్‌గౌడ్ తన అనుచరులతో కలిసి శుక్రవారం ఘనంగా సన్మానించారు. మండలంలోని సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆమెకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవో భారతి మాట్లాడుతూ ఏ గ్రామంలోనైనా ఎటువంటి సమస్యలు ఉత్పన్నమైనా తన దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు తిరుపతి రాథోడ్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్ అంజమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



మాట్లాడుతున్న బీఎస్పీ జిల్లా ఇంచార్జి నార్ల చెరువు నరేందర్‌గౌడ్

శివ్వంపేట, సెప్టెంబర్29 ప్రభాతవార్త: శివ్వంపేట మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తున్న మంతూరి అంజమ్మ ఇటీవల చనిపోయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి బీఎస్పీ జిల్లా ఇంచార్జి నార్ల చెరువు నరేందర్‌గౌడ్ మాట్లాడుతూ శివ్వంపేట పట్టణంలో అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తున్న మంతూరి అంజమ్మ అధిక పని ఒత్తిడి వల్ల గుండె జబ్బుతో మరణించిందని, వెంటనే ప్రభుత్వం 13 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఇంట్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం 30 వేల రూపాయలు ఇవ్వాలని, అంగన్వాడీ టీచర్లను, ఆయాలను పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మెదక్ జిల్లా అ ధ్యక్షులు కుతాడి నర్సింలు, నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు తాళ్ల జనార్దన్‌గౌడ్, మెదక్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రవిగౌడ్, శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారసలో భారీగా చేరికలు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ అర్బన్, సెప్టెంబర్29 ప్రభాతవార్త: నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ముందుకు వెళ్తున్నారు. అంతేకాదు పేదల కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటూ అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతున్నారు. దీంతో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి మద్దతుగా నిలుస్తూ భారాసలో చేరుతున్నారు. శుక్రవారం మండల పరిధిలోని గాజిరెడ్డిపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తరలివచ్చారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన పెద్ద సత్తయ్య, ప్రవీణ్, సాయిబాబా, రమేష్, కిష్టయ్య, అంజయ్య, రాజు, లంబాద్రి, సిద్ధిరాములు, కిషోర్, జనార్దన్, వమేష్, సాయిలు, మైపాల్, వెంకట్‌రాములు, యాదగిరి, తులసిరామ్, రవిలాల్‌తో పాటు 50 మంది పార్టీలో చేరారు. వీరికి మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని, మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి ఎమ్మెల్యే గెలిపించుకోవాలన్న ఉద్దేశంతో పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. జెడ్పీ వైస్ చైర్ పర్సన్ లావణ్యరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే



వినాయక మండపాల నిర్వాహకులకు మెంమెంటోలను అందజేస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ అర్బన్, సెప్టెంబర్19 ప్రభాతవార్త: మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మెదక్ పట్టణంలోని వినాయక శోభాయాత్రలో శుక్రవారం పాల్గొని గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాందాస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన వేదిక వద్ద పట్టణంలోని నలుమూలల నుంచి గణనాథులను నిమజ్జనానికి తీసుకు వెళ్తున్న నిర్వాహకులకు ఎమ్మెల్యే స్వాగతం పలికారు. వినాయకులకు ప్రత్యేక పూజలు చేశారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని భక్తులకు సూచించారు. నీటిలో లోతట్టు ప్రాంతానికి వెళ్లకుండా అధికారుల సూచనల మేరకు నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. మహిళా భక్తులతో కలిసి కోలాటం ఆడారు. పట్టణ వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్పాహారం వితరణ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి అందరితో కలిపి అల్పాహారం చేశారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం



మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

కొండపాక, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం మెడ్చల్ మెడిసిటి హస్పిటల్ వారు ఉచిత వైద్య శిభిరం సర్పంచ్ మల్లమారి రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శిభిరంలో బిపి, షుగర్, చెవి, ముక్కు, గొంతు, కంటీ, వరి బీజము, గడ్డలు, గర్భసంచికి సంందించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊరిపితిత్తుల సమస్యలు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 35 మందికి ఆపరేషన్లు చేయడం కోసం రెఫర్ చేశారు. వైద్యులు రవిబాబు, వైష్ణవి, జాన్సీ, సిబ్బంఖి నవీన్, సుధాకర్, నాగర్జున, ఆత్మ కమిటీ డైరెక్టర్ సున్నం భాస్కర్, వార్డు మెంబర్లు కనకసేన, లక్ష్మణ్, రాజు, శ్రీకాంత్, కార్యదర్శి పాల్గొన్నారు.

## సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో చోరీకి యత్నం

### సబ్‌రిజిస్ట్రార్ స్వామి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :

రామాయంపేట మున్సిపాలిటీలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గుర్తుతెలియని దుండగులు చోరీకి యత్నించారని స్థానిక సబ్ రిజిస్ట్రార్ స్వామి తెలిపారు. శుక్రవారం నాడు ఆయన మాట్లాడుతూ గురువారం నాడు యదావిధిగా కార్యాలయానికి తాళం వేసి వెళ్లామని, శుక్రవారం నాడు తమ సిబ్బంది తాళం తీసి చేసాకా కార్యాలయంలోని బాత్‌రూం తలుపు గొళ్లెం పగలగొట్టినట్టుగా కనిపించిందన్నారు. అనుమానం వచ్చి చూడగా బాత్‌రూంలోని చిన్నపాటి కిటికీని బద్దలు కొట్టి దుండగులు లోపలికి వచ్చి ఉంటారని గ్రహించామన్నారు. ఇట్టి విషయాన్ని వెంటనే జిల్లా రిజిస్ట్రార్ దృష్టికి తీసుకెళ్లి, ఆయన ఆదేశానుసారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిప్పారు.

## సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

### మహిళ కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మహిళ కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

నర్సాపూర్,సెప్టెంబరు 29,ప్రభాతవార్త: సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని మహిళ కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అన్నారు. ఉపాధ్యాయులది నోత్సవాన్ని పురస్కరించుకోని శుక్రవారం నర్సాపూర్‌లోని సాయికృష్ణ కళ్యాణ మండపంలో లక్ష్మారెడ్డి చారిటబుల్‌ట్రస్టు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేసి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా మహిళ కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులేనన్నారు. విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలవాలన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయులు జీవితాన్ని ఇస్తారని ఆమె గుర్తు చేశారు. ఉపాధ్యాయ వృత్తి ఎందో పవిత్రమైందన్నారు. ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకోని ఉత్తమ ఉపాద్యాయులకు లక్ష్మారెడ్డి చారిట్రబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉపాద్యాయులకు సన్మానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపాల్ వైస్‌చైర్మెన్ నయిమోద్దిన్, చిప్పల్‌తుర్తి ఎంపిటీసీ సంధ్యారాణి, ఎంఈఓ బుచ్చానాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బోగ చంద్రశేఖర్, సత్యంగౌడ్, సూరారం నర్సింలు, రాజిరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సామ్యానాయక్ ,శేఖర్, దన్‌సింగ్ శ్రీనివాస్‌రావు, హేక్‌హుసేన్,,తోట వెంకటేష్,, చత్రునాయక్‌లతో పాటు తదితరులున్నారు.

## బొమ్మరెడ్డిగూడెంలో దీక్షలు స్వీకరించిన భక్తులు



బొమ్మరెడ్డిగూడెం తండాలో భవాని మాత దీక్షలు స్వీకరిస్తున్న భక్తులు

సంగారెడ్డి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త: మండల పరిధిలోని బొమ్మరెడ్డిగూడెం తండాకు చెందిన గిరిజనులు 39 మంది శుక్రవారం భవానిమాత, సేవాలాల్ మహారాజ్ దీక్షలు (41 రోజులు) స్వీకరించారు. సేవాలాల్ మహారాజ్ దీక్షలతో యువతలో భక్తి భావం పెరుగుతుందని, క్రమ శిక్షణకు అలవాటు పడతారని గిరిజన మహారాజ్‌లు సూచించారు. దీక్షలను 41 రోజులు, 21 రోజులు స్వీకరించే అవకాశాలు ఉన్నాయన్నారు. దీక్షలు స్వీకరించిన వారు నిష్టనియమాలతో, భక్తి బావాలతో రోజులను దైవనామస్మరణతో గడపాల్సి ఉంటుందన్నారు. జగదాంబమాత, సేవాలాల్ మమారాజ్ సామూహిక పూజలు చేస్తూ ఉపవాసాలు ఉంటూ దైవాన్ని ప్రార్థిస్తారన్నారు. అక్టోబరు 18వ తారీఖున మహారాష్ట్రలోని పౌరాదేవిలోని లలిత్ పంచమి పర్వదినం రోజుల దీక్షలను భక్తులు విరమిస్తారన్నారు.

## విద్యుత్ ఘాతానికి గుర్రై పాడిగేదెలు మృతి



మృతి చెందిన పాడిగేదెలు

వెల్దుర్తి, సెప్టెంబర్29 ప్రభాతవార్త: మండల పరిధిలోని రామాయపల్లి గ్రామంలో గురువారం రాత్రి గాలి దుమారం రేగడంతో 11 కేవీ విద్యుత్ తీగ తెగిపడటంతో ఆరు పాడిగేదెలు, ఒక దూడ మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. అదే గ్రామానికి చెందిన నర్సింలుకు చెందిన నాలుగు పాడిగేదెలు, ఒక దూ, అలాగే నాగులుకు చెందిన ఒక జెర్సీ ఆవు ఈ విద్యుత్ ఘాతంలో మృతి చెందాయి. వీటి విలువ సుమారు మూడున్నర లక్షల వరకు ఉంటుందని పశుసంవర్ధక శాఖ అధికారులు తెలిపారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు తెలపడంతో శుక్రవారం సంఘటన స్థలానికి పశుసంవర్ధక శాఖ లైవ్ టెక్ అసిస్టెంట్ ఫజల్, విద్యుత్ శాఖ ఏఈ వెంకటేశ్వర్లు, లైన్‌మెన్ నాగయ్యలు పరిశీలించారు. కాగా విద్యుత్ శాఖ అధికారుల తీరుపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులకు శిథిలమైన విద్యుత్ తీగను మార్చాలని ఎన్నిసార్లు చెప్పిన ఫలితం లేదన్నారు. బాధితులు పాడిగేదెలను పెంచుతూ పాలను విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారని, వారికి విద్యుత్ శాఖ అధికారులు నష్టపరిహారం చెల్లించాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. అలాగే 11 కేవీ విద్యుత్ తీగ ఎల్‌టీ విద్యుత్ లైన్‌పై పడటంతో గ్రామంలో పలు ఇళ్లల్లో టీవీలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికాలు కాలిపోయాయని గ్రామస్థులు తెలిపారు. పశువులను కోల్పోయిన బాధితులను ప్రభుత్వం సహాయం అందించి ఆదుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.



రామచంద్రాపురంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

## అభివృద్ధిలో దూసుకుపోతున్న రామచంద్రాపురం

### -26 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం

సంగారెడ్డి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త: అభివృద్ధి పథంలో రామచంద్రా పురం డివజన్ దూసుకుపోతోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిదిలోని ఆయా కాలనీల్లో 26కోట్ల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు, భవనాల నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు, నిర్మాణం పనులు పూర్తయిన పనులను శుక్రవారం ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ కాలనీల్లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కానీలో విస్తరిస్తున్నాయి, అందుకు తగు రీతిలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఒకే రోజు 26 కోట్ల రూపాయలతో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్, మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య, బిఆర్ఎస్ నాయకులు ఆదర్శరెడ్డి, నాగేష్ యాదవ్, సర్కిల్ అధ్యక్షులు పరమేష్, మార్కెట్ కమిటి డైరెక్టర్లు ప్రమోద్ గౌడ్, ఐలేష్, గ్రంథాలయ కమిటి డైరెక్టర్ కుమార్ గౌడ్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమీషనర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

సంగారెడ్డి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లో నూతనంగా నిర్మించనున్న చర్చి, కురుమ సంఘం భవనం అంబేద్కర్, జ్యోతిరావు పూలే కమ్యూ నిటీ భవనాల నిర్మాణాలకు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డితో కాటసి శంకుస్థాపనలు, ప్రారంబోత్సవాలు నిర్వహించారు. ఈ ఒసదర్బంగా ఎమ్మెల్యే, చైర్మన్‌లు మాట్లాడుతూ సిఎం కేసిఆర్ హయాంతో రాష్ట్రం అభివృద్ధితో దూసుకుపోతోందన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో పాలన సాగుతోందని గుర్తు చేశారు. అభివృద్ధి పనుల శ్రీకారానికి చేరుకున్న ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్‌లను బిఆర్ఎస్ నాయకులు డప్పు చప్పుళ్ల మధ్య ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాయకులు జైపాల్‌రెడ్డి, ఎంపిపి అధ్యక్షులు చైతన్య భాస్క ర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యఓఉలు విజయ్‌కుమార్, నాయకులు నరసింహారెడ్డి, పల్లె సంజీవయ్య తదితరులు పాల్గొన్నారు.

### గొంగ్లూర్‌లో పాఠశాల ప్రారంభోత్సవం

మండలంలోని గొంగ్లూర్ గ్రామంలో 23లక్షల రూపాయలతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డిలు పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే, చైర్మన్‌లు మాట్లాడుతూ మన ఊరు మన బడి కార్యక్రమంలో తరగతి గదుల మరమ్మత్తులు, తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం, విద్యార్థులు కూర్చునేందుకు డ్యూయల్ డెస్కులు, ఉపాధ్యాయులకు ఫర్నిచర్ సమకూర్చడం జరిగిందన్నారు. ఉన్నత పాఠశాలకు 43లక్షల రూపాయలు మంజూరు అయినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ డి అంజయ్య, ఎంపిడి విజయలక్ష్మి, సర్పంచ్ లక్ష్మీరాం చందర్‌రెడ్డి, చైర్మన్ ఫక్రుద్దీన్, ప్రధానోపాధ్యాయురాలు జగదీశ్వరి, సిఆర్‌పి వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి సర్కారు భరోసా : సునితారెడ్డి

కౌల్దారం, సెప్టెంబర్29 ప్రభాతవార్త: అనారోగ్యం కారణంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేదల ఆరోగ్యానికి తెలంగాణ సర్కారు భరోసా అందిస్తుందని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఇటీవల అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన మండల పరిధిలోని వసురాం తండాకు చెందిన మలావత్ ప్రభాకర్‌కు రూ.36 వేలు, అప్పాజిపల్లి గ్రామానికి చెందిన కన్నెబోయిన మొగులయ్యకు రూ.26 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను వైద్యఖర్చుల కోసం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను నర్సాపూర్ సాయికృష్ణ గార్డెన్‌లో అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు కార్పోరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేశారన్నారు. దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న వారికి మెరుగైన చికిత్స చేయించుకునేందుకు సీఎం సహాయ నిధి పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. అర్హులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సూరెగారి నరేం దర్‌రెడ్డి, చిట్యాల యాదయ్య, చలం యాదగిరి, శివ్వప్పగారి శ్రీశైలం, కుకునూరి సత్యాగౌడ్, గల్వ ఇంద్రసేనారెడ్డి, సంతోష్‌కుమార్, వేమారెడ్డి, వసురాం తండా ఉప సర్పంచి వినోద్ నాయక్, సర్పంచులు శ్రీనివాస్‌నాయక్, దమ్మన్నగారి వీరారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సందీప్, ముత్యంగారి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయం వద్ద సపోర్టింగ్ వాలు పనులు ప్రారంభం

రామాయంపేట,సెప్టెంబరు 27,ప్రభాతవార్త: రామాయంపేట పట్టణంలోని పాండ చెరువు కట్ట వద్ద ఉన్న శ్రీ కళ్యాణ రామచంద్ర స్వామి దేవలయం వద్ద సపోటింగ్ వాల్ కోసం పనులను ప్రారంభించారు. ముఖ్యమంత్రి రాజకీయ కార్యదర్శి ఎమ్మెల్సీ శేరిసుభాష్‌రెడ్డి మంజూరు చేసిన 10లక్షల రుపాయల పనిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పుట్టి అజయ్ కుమార్, పాకాల శివకుమార్, ఆలయ కమిటి కార్యకర్తలు నక్క సిద్దిరాములు పటేరి రవిందర్, సాంగని బస్వరాజు, నవాత్, ప్రభాకర్, మదునాల, చిన్నరామాగౌడ్, నవాత్ కిరణ్ కుమార్, నవాత్, నవిన్ కుమార్, సాంగని, నాగరాజు, శ్రీనివాస్, మేస్త్రి, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

## రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను సద్వినియోగం చేసుకోవాలి

### పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి

వెల్దుర్తి, సెప్టెంబర్29 ప్రభాతవార్త: రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనంలో పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి అధ్యక్షతన అర్ధ వార్షిక మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవో సిద్ధయ్య ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నివేదికలను చదివి వినిపించారు. ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘంలో దీర్ఘకాలిక, స్వల్ప కాలని రుణాలు ఇవ్వడం జరిగిందని, ఇప్పటి వరకు స్వల్పకాలిన రుణాలు 747 మంది సభ్యులకు 5 కోట్ల 16 లక్షలు, దీర్ఘకాలిక రుణాలు 7 మంది సభ్యులకు 38 లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎరువులు, విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లాలోనే వెల్దుర్తి మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘాన్ని ఆధునికంగా తయారు చేయడం జరిగిందన్నారు. రుణాలు పొందిన రైతులు సకాలంలో రుణాలను





సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి

చెల్లించాలన్నారు. రైతులకు రుణమాఫీ జరిగిందని, రైతులు బ్యాంకులను సంప్రదించి వివరాలు చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ మురళి, డైరెక్టర్లు కోటారెడ్డి, హన్మంతరావు పాల్గొన్నారు.



వినాయకుడి శోభాయాత్ర దృశ్యం

## ప్రజలు సుఖసంతోషాలతో తలతూగాలి

కౌల్దారం, సెప్టెంబర్29 ప్రభాతవార్త: రాంపూర్ గ్రామంలో పాడిపంటలు సుభిక్షంగా పండి ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో తలతూగాలని ఆ గణనాథుడిని వేడుకున్నట్లు రాంపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, వార్డు సభ్యులు నెల్లి రాజు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలోని ఇంద్రనగర్ కాలనీలో శివ గణేష్ మండలి ఆధ్వర్యంలో వినాయకుని శోభాయాత్ర అత్యంత భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగలా సాగింది. దారి పొడవునా యువకుల నృత్యాలు, కేరింతలతో గ్రామం మారుమ్రోగింది. శివసాయి గణేష్ మండలి సభ్యులు మాట్లాడుతూ రాంపూర్ గ్రామ ప్రజలు పాడిపంటలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. యువకులు నృత్యాలతో పాటు మహిళలు బతుకమ్మతో శోభాయాత్ర సాగింది. భక్తులు అంతకుముందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వినాయకుని వద్ద ఉట్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లి రాజు, కమిటీ సభ్యులు శరత్, పవన్, రాము, సుధాకర్, గోపాల్, వంశీ తదతరులు పాల్గొన్నారు.

## రాచన్నపేట లడ్డుకు రూ.3 లక్షలు



మాచన్నపేట గణేష లడ్డును దక్కించుకున్న మదుర్ జవహర్

జహీరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త: గణేశ చవితి పర్వదినాను పురస్కరించుకుని పట్టణంలోని రాచన్నపేటలో కొలువు దీరిన వినాయకుడి చేతిలోని లడ్డును గురువారం రాత్రికి నమర్జనానికి లంబోదరుడిని తరలించే ముందు వేలం నిర్వహించారు. 11 రోజుల పాటు లంబోదరుడి చేతిలో ఉండి నిత్య పూజలందుకున్న పవిత్రమైన లడ్డును వేలం పటలో దక్కించుకునేందుకు భక్తులు పోటీ పడుతూ ఉంటారు. ఇందులో భాగంగా రాచన్నపేటలోని వినయకుడి లడ్డును వేలం నిర్వహించగా కాలనీకి చెందిన మధుర్ జవహర్ లడ్డును 3 లక్షల రూపాయలకు దక్చించుకున్నారు. ఇదిలా ఉండగా ఆదర్శనగర్ కాలనీలోని ఏకదంతుడి లడ్డును 2లక్షల 35వేలకు కాలనీకి చెందిన డాక్టర్ శరణప్ప బలోడే, వసంత్ విహార్ గణపయ్య లడ్డును 1లక్ష 51వేల రూపాయలకు కాలనీకి చెందిన నరసింహస్వామి, దత్తగిరి కాలనీ వక్రతుండుడి లడ్డును 1లక్షల 41వేల రూపాయలకు భక్తులు దక్కించుకున్నారు. వేలంలో లడ్డును పొందిన భక్తులకు ఉత్సవ కమిటి నిర్వాహకులు శాలువాతో సత్కరించి లడ్డులను బహుకరించారు.

## దళితబంధు పథకం దళితులకు ఓ వరం



దళితబంధుపై గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

కౌల్దారం, సెప్టెంబర్29 ప్రభాతవార్త:దళితబంధు పథకం దళితులకు ఓ వరం అని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికగా అభివృద్ధి చెందాలని మండల పంచాయితీ అధికారి లక్ష్మీనర్సింలు, ఏటిగడ్డ మాందాపూర్ సర్పంచి పెరోళ్ల విష్ణువర్ధన్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఏటిగడ్డ మాందాపూర్ గ్రామంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, స్థానిక సర్పంచి పెరోళ్ల విష్ణువర్ధన్‌రెడ్డి అధ్యక్షతన దళితబంధు లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామసభ నిర్వమించారు. గ్రామాని మూడు దళితబంధు యూనిట్లు మంజూరైనట్లు పంచాయితీ అధికారి లక్ష్మీనర్సింలు తెలిపారు. ఈ సందర్భంగా మండల పంచాయితీ లక్ష్మీనర్సింలు, సర్పంచి విష్ణువర్ధన్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా దళిత అభ్యున్నతి కోసం దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. దళితులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో దళితులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కార్యక్రమం



ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

వెల్దుర్తి, సెప్టెంబర్29 ప్రభాతవార్త: మండల కేంద్రమైన మాసాయిపేటలో శుక్రవారం ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి రాజశేఖర్ మాట్లాడుతూ పంట రుణమాఫీ వచ్చిన రైతులందరూ బ్యాంకుకు వెళ్లి తప్పనిసరిగా రెన్యువల్ చేసుకోవాలన్నారు. లీవింగ్ ఫుడ్ కంపెనీ ప్రతినిధి డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంట సాగు రైతులకు ఎకరాకు 57 మొక్కల చొప్పున 90 శాతం సబ్సిడీపై రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నారు. మొదటి నాలుగు సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చు నిమిత్తం ఎకరానికి 4,200 రూపాయలు ప్రతి సంవత్సరం ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే డ్రిప్ ఇరిగేషన్ రాయితీ అందుబాటులో ఉంటుందన్నారు. ఆయిల్ ఫామ్ సాగులో అంతర పంటను సాగు చేసుకోవచ్చని, దీనివల్ల రైతులకు లాభదాయకంగా ఉంటుందన్నారు. పంట వేసిన ప్రతి రైతులకు ఎంవోయూ చేయించుకొని పంట దిగుబడిని దళారులు లేకుండా నేరుగా రైతుల ద్వారానే తీసుకుంటామని రైతులకు తెలియజేశారు. మాసాయిపేట సర్పంచి మధుసూదన్‌రెడ్డి, రామాంతపూర్ తండా సర్పంచి ఫకీరా, ఉప సర్పంచి రామస్వామి, ఏఈవో రజిత, కార్యదర్శి బాలకృష్ణ, వీసీ అంజిరెడ్డి, రైతులు సంపత్‌రావు, అర్జున్, యాదగిరిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## నేడు దళిత బంధుపై అవగాహన : ఎంపిడివో

నాగల్‌గిద్ద, సెప్టెంబరు 29, (ప్రభాతవార్త): దళిత బంధు పథకానికి ఎంపికైన మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 106 మంది లబ్దిదారులకు ఈ నెల 30వ తారీఖున అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ రాజశేఖర్ కబిలాస్ తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన నారాయణఖేడ్ సమీపంలోని హెచ్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11 గంటలకు దళిత బంధుపై అవగాహన కల్పిస్తారన్నారు. అవగాహన కార్యక్రమానికి పథకంలో లబ్దిపొందేందుకు ఎంపికైన లబ్దిదారులు విధిగా హాజరుకావాలని ఎంపిడిఓ కబిలాస్ రాజశేఖర్ సూచించారు.

## దవ్వూర్‌లో ఉచిత వైద్య శిబిరం

### కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

మనూర్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త: ఈ నెల 30వ తారీఖున మండలంలోని దవ్వూర్‌లో లొంక హనుమాన్ ఆలయ ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు బాచేపల్లి సర్పంచ్ బాపురాజ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుర్గారెడ్డి, సొసైటీ చైర్మన్ నంగారెడ్డిలు తెలిపారు. శుక్రవారం ఉచిత వైద్య శిబిరానికి సంబంధించి కరపత్రాన్ని ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు హాన్స్ హాస్పిటల్ న్యూరో, కార్డియాక్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. ఉచిత వైద్య శిబిరానికి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డితో పాటు వరంగల్ జిల్లా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిలు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు మండల ప్రజలను సూచించారు.

## పుల్కల్‌లో మేరా మాటీ మేరా దేశ్



పుల్కల్‌లో తపాలా శాఖ ఆధ్వర్యంలో మేరా మాటి మేరా దేశ్ కార్యక్రమం

సంగారెడ్డి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త: మండల కేంద్రమైన పుల్కల్‌లో శుక్రవారం తపాలా శాఖ ఆధ్వర్యంలో మేరా మాటి మేరా దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పుల్కల్ ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస వారి, ఉప సర్పంచ్ నర్సింలు, బిఆర్ఎస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ అలీక్, బ్రాంచి పోస్టు మాస్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ యువజన సంఘం అధ్యక్షులు బోయిని దామోదర్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడికి చేరిన గణనాథులు

సంగారెడ్డి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లో కొలువుదీరిన భక్తులతో 12 రోజులు నిత్యపూజలందుకున్న విఘ్నేశ్వరులను భక్తులు గంగమ్మ ఒడికి చేర్చారు. నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, భక్తి శ్రద్దలతో ముగియడంతో మండపాల నిర్వాహకులతో పాటు పోలీసు, రెవిన్యూ శాఖలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రమైన చౌటకూరుతో పాటు మండలంలోని పోచంపల్లి, బ్రహ్మణపల్లి గూడెం, కోర్పోల్, శివంపేట తదితర గ్రామాల్లోని వినాయకులను అందంగా అలంకరించిన వాహనాల్లో ప్రతిష్టించుకుని డప్పుల మధ్య భజనలు చేస్తూ, కోలాటలు ఆడుతూ, నృత్యాలు చేస్తూ లంబోదరుడికి బైబై చెప్తూ గంగమ్మ ఒడికి తరలించారు. చౌటకూరులో సిద్దార్థ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు పాల్గొని రామిరెడ్డి పర్యవేక్షణలో వినాయకుల నిమజ్జనం కనుల పండువగా జరిగాయి.

## అనారోగ్యంతో ప్రభుత్వ ఉద్యోగి మృతి

సంగారెడ్డి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త: మండల పరిధిలోని సింగూరు నీటి పారుదల శాఖ ఉప కార్యనిర్వహాక ఇంజినీర్ నీటి పారుదల శాఖ విభాగంలో కార్యాలయ సబ్‌ఆర్డినేట్‌గా విధులు నిర్వహిస్తున్న జయరాజ్ గురువారం సాయంత్రం అనారోగ్యంతో కానరాని లోకాలకు చేరిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## బిజెపి ఏజెంటుగా వ్యవహరిస్తున్న గవర్నర్

### -ఏఎంసి డైరెక్టర్ శీలసారం ప్రవీణ్

గజ్వేల్, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త): ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు గవర్నర్ కోటాలో నూతనంగా ఎమ్మెల్సీలను ప్రకటించడం జరిగిందని, వారి అభ్యర్థిత్వాన్ని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్ తిరస్కరించడం బడుగు బలహీన వర్గాలను అవమానించడమేనని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శీలసారం ప్రవీణ్ విమర్శించారు. సిఎం కెసిఆర్ నూతనంగా దాసోజి శ్రావణ్, కుర్ర సత్యనారాయణలను ఎమ్మెల్సీలుగా ప్రకటిస్తూ గవర్నర్‌కు ఫైల్ పంపగా వారు తిరస్కరించడం సరైందికాదన్నారు. తెలంగాణ శాసనసభలో ప్రాతినిథ్యంలేని అల్ప సంఖ్యాక వర్గాలైన ఎరుకల సామాజిక వర్గానికి చెందిన సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణను ఎంపిక చేయడంలో తప్పేమిటన్నారు. రాష్ట్ర గవర్నర్ బిజెపి పార్టీ ఏజెంటుగా వ్యవహరిస్తుందని, బిజెపి పార్టీ బడుగు, బలహీన వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఎమ్మెల్సీలుగా ఎంపికచేసిన కుర్ర సత్యనారాయణ, దాసోజు శ్రావణ్‌లకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఆమోదించాలని డిమాండ్ చేశారు.

## మధ్యాహ్న భోజన వేతనాలు, బిల్లులు విడుదల చేయాలి : వేణు

గజ్వేల్, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త): ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన కార్మికులకు మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు, బిల్లులు వెంటనే చెల్లించాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు డిమాండ్ చేశారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు ప్రభుత్వం చెల్లించలేదన్నారు. ఇట్టి విషయాన్ని డిబిఎఫ్ చేపట్టిన సామాజిక పరివర్తన పాదయాత్ర బృందం దృష్టికి కార్మికులు తీసుకువచ్చారని తెలిపారు. బిల్లులు చెల్లించకపోవడంతో మహిళా కార్మికులు కిరాణా సామాగ్రికి అప్పులుచేసి విద్యార్థులకు భోజనం పెడుతున్నారని, అసెంబ్లీ సాక్షిగా వేతనాలు పెంచుతామని ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలన్నారు. నెలకు చెల్లించే రూ.వెయ్యి వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆకలి తీర్చేందుకు మధ్యాహ్న భోజన కార్మికులు చేసిన అప్పులకు వడ్డీ ప్రభుత్వమే చెల్లించాలన్నారు. అలాగే గత 20 రోజుల నుండి సమ్మె చేస్తున్న అంగన్ వాడీ ఉద్యోగులకు, ఆశ వర్కర్లకు డిబిఎఫ్ మద్దతు ప్రకటిస్తుందని అన్నారు.

### నేడు జైపూర్ రగ్ ఉత్సవ్ ప్రారంభం

భారతదేశంలో హ్యాండ్‌మేడ్ రగ్గుల తయారీలో ప్రఖ్యాతి గాంచిన జైపూర్ రగ్స్ వార్షిక రగ్ ఉత్సవ్‌ను ఈ నెల 27వ తేదీన ప్రారంభించనున్నట్లు జైపూర్ రగ్స్ డైరెక్టర్ యోగేష్ తెలిపారు.

### ఆశాల డిమాండ్‌లను నేరవేర్చాలి

చిన్నశంకరంపేట, సెప్టెంబరు 27, ప్రభాతవార్త: ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం నేరవేర్చాలని సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేషం డిమాండ్ చేశారు. శుక్రవారం చిన్నశంకరంపేటలో ఆశా వర్కర్లు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో పాల్గొని వారికి మద్దతు పలికారు. అనంతరం తహసీల్దార్ చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం మండలాధ్యక్షురాలు దేవమ్మ, ఆశా వర్కర్లు, తదితరులున్నారు.

### ఘనంగా 19వ ఆసియా క్రీడలు

హాంగ్ జౌలో జరిగిన 19వ ఆసియన్ గేమ్స్‌లో వివో గ్లోబల్ ప్రముఖటెక్నాలజీ కంపెనీ మొబైల్‌ఫోన్ల ఆధాకారిక ప్రత్యేక సరఫరాదారుగా విన్నూత ఉత్పత్తులను విస్తారమైన అనుభవాలను ప్రదర్శించింది. ఐక్యూఓఓ హాంగ్ ఔ ఆసియన్ గేమ్స్ కోసం అధారిక ఎస్పోర్ట్స్ గేమింగ్‌ఫోన్లుగా ఆసియా క్రీడల్లో అద్భుతమైన ఫలితాలను సాధించడంలో ఎస్పోర్ట్స్ అథ్లెట్లకు సహాయం చేయడానికి శక్తివంతమై పనితీరు ఖచ్చితమైన నియంత్రణను అందించడం కొనసాగిస్తోంది.

## ముకుంద్ నాయక్ తండాలో దుర్గ భవాని దీక్షలు షురూ

సంగారెడ్డి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త: దుర్గా భవాని దీక్షలు స్వీకరించిన భక్తులు నిష్ఠనియమాలతో, నీతి నిజాయితీలతో దీక్షా రోజులను గడపాల్సిన అవసరం ఉందని బంజారా కాశీ పౌరదేవి పీఠాధిపతి బాబు సింగ్ మహారాజ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ముకుందనాయక్ తండాలో గిరిజన భక్తులకు బాబుసింగ్ మహారజ్ దుర్గ భవాని దీక్షలను అందచేశారు. ఈ సందర్భంగా బాబుసింగ్ మహారాజ్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి నిత్యం దైవ చింతనతో రోజులు గడపాలని సూచించారు. కుటుంబ పెద్దలైన తల్లిదండ్రులను విధిగా గౌరవిస్తూ సేవలు చేసుకోవాలని వివరించారు. మద్యపానానికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, అందుకు ప్రతి ఒక్కరు నిత్యం కొంత సమయాన్ని వ్యాయామానికి కేటాయించాలని పేర్కొన్నారు. దీక్షా పరులకు నారాయణఖేడ్ పట్టణానికి చెందిన విష్ణురెడ్డి గత 4 సంవత్సరాలుగా వస్త్రాలను అందచేయడం అభినందనీయమని కొనియాడారు. దుర్గా భవాని దీక్షలను నియోజకవర్గంలోని ర్యాలమడుగు, కరస్‌గుత్తి, భోజ్యతండా, జిర్గి తండ, మెట్టు తండా, చందర్ తండలతో పాటు మండలంలోని ఆయా తండాలకు చెందిన వారు దీక్షలను స్వీకరించారు.

## 23వ వార్డులో ఘనంగా గణేశ నిమర్జనం



23వ వార్డులో శ్రీ దత్తాత్రేయ వినాయక నిమర్జనంలో పాల్గొన్న కౌన్సిలర్

సంగారెడ్డి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త: పట్టణంలోని 23వ వార్డులో కొలువు దీరిన శ్రీ దత్తాత్రేయ వినాయకుడి నిమర్జనం కార్యక్రమం ఆనందోత్సవాలతో, భక్తి శ్రద్దలతో గురువారం రాత్రికి ఘనంగా జరుపుకున్నారు. వార్డు కౌన్సిలర్ ఇంద్ర మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన నిమర్జనోత్సవం సందర్భంగా భక్తులు కోలాటలు ఆడుతూ భజనలు చేస్తూ లంబోదరుడుని అందంగా ముస్తాబు చేసిన వాహనాల్లో ప్రతిష్టించుకుని ఊరేగింపుగా గంగమ్మ ఒడికి తరలించి బైబై గణేశా మళెప్పు డొస్తావ్ వినాయక అంటూ భక్తులు విఘ్నేశ్వరుడిని సాగనంపారు. ఈ సందర్భంగా కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన మొదటి లడ్డును రమా రాజ్‌కుమార్ దంపతులు, రెండవ లడ్డును హంస రాజమౌళి దంపతులు వేలం పాటలలో దక్కించుకున్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు మధు హైమావతి దంపతులు, వినాయక కమిటి సభ్యులు రజనీకాంత్, అర్జున్, నిర్మల ఆనంద్‌రెడ్డి సంతోష్ విజయ్ రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమం సాజావుగా ప్రశాంతంగా ముగిసేలా చర్యలు తీసుకున్నారు.

## గౌడ సంఘం అధ్యక్షులుగా వెంకట్‌గౌడ్

సంగారెడ్డి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త గౌడ సంఘం అధ్యక్షులుగా ఈ వెంకట్‌గౌడ్‌ను ఎన్నుకున్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని ఝరాసంగం మండలం గుంతమర్పల్లి గ్రామానికి చెందిన ఈ వెంకట్‌గౌడ్‌ను సంఘం జిల్లా అధ్యక్షులు బుదేర పెద్దాగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా నియామకం అయిన వెంకట్‌గౌడ్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. సంఘం రాష్ట్ర యువత అధ్యక్షులు భార్గవ రామాగౌడ్, సదాశివపేట గౌడ సంఘం బాధ్యులు సిహెచ్ శ్రీనివాస్‌గౌడ్, రాఘు గౌడ్, కాశీగౌడ్, నరేష్ గౌడ్, అనిల్ గౌడ్, రమేష్ గౌడ్, నవీన్ గౌడ్, బాల్‌రాజు గౌడ్, గణేష్‌గౌడ్ ప్రవీణ్‌గౌడ్ పాల్గొన్నారు.

## 237 మందికి గృహలక్ష్మి మంజూరు పత్రాలు



గృహలక్ష్మి మంజూరు పత్రాలను లబ్దిదారులు అందచేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

సంగారెడ్డి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త: ఉమ్మడి కంగ్టి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 237 మందికి గృహలక్ష్మి పథకంలో ఇంటి నిర్మాణానికి నిధుల మంజూరు పత్రాలను శుక్రవారం ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి లబ్దిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ లబ్దిదారులు త్వరిత గతిన ఇండ్లను నిర్మించుకోవాలని, ప్రభుత్వం సకాలంలో డబ్బులను అందచేస్తుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పనులతో దూసుకుపోతుంటే ప్రజలను మోసం చేసే వారు గ్యారంటీ పథకాలు అంటూ ప్రజల కాడికి వస్తున్నారని, నయవంచకులను ప్రజలు దూరంగా ఉంచాలని సూచించారు. ప్రతిపక్ష పార్టీలు పాలించే రాష్ట్రాలో అమలు చేయని సంక్షేమ పథకాలను తెలంగాణలో అధికారంలోకి వస్తే ఎలా అమలు చేస్తారని నాయకులను నిలదీయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఎంపిపి సంగీత వెంకట్‌రెడ్డి, జడ్పీటిసి సభ్యులు లలిత ఆంజనేయులు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎస్‌కె గంగారాం, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, గృహలక్ష్మి లబ్దిదారులు పాల్గొన్నారు.

## దళితుల వ్యతిరేకి బిజెపి పార్టీ

### ఆత్మ కమిటీ డైరెక్టర్ కూరాకుల సాయి

గజ్వేల్, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త): బలహీన వర్గాల, దళితుల వ్యతిరేక పార్టీ బిజెపి పార్టీ అని గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ కూరాకుల సాయి విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు గవర్నర్ కోటాలో ఇద్దరు ఎమ్మెల్సీలను ప్రకటిస్తే గవర్నర్ అడ్డుపడి ఆమోదించకపోవడం ఏమిటని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. కుర్ర సత్యనారాయణ 1999 నుండి 2004 వరకు సంగారెడ్డి ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలు అందించిన నాయకునిగా గుర్తింపు ఉందని, గవర్నర్ ఎమ్మెల్సీగా తిరస్కరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎరుకల సమాజాన్ని అవమానపరిచినట్లేనని, గవర్నర్ బిజెపి పార్టీ నాయకురాలిగా పనిచేయడం సబబు కాదన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపి పార్టీకి ఓటమి తప్పదని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## చౌటకూరులో ఆశావర్కర్ల సమ్మె



సమ్మెలో పాల్గొన్న ఆశా వర్కర్లు

సంగారెడ్డి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త: మండల కేంద్రమైన చౌటకూరులో ఆశా వర్కర్ల తమ న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు రెవిన్యూ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు తహసీల్దార్ శ్రీనివాస్‌గౌడ్‌కు వినతి పత్రం అందచేశారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆశా వర్కర్లు డిమాండ్ చేశారు.

## సీఎం సహాయనిధితో నిరుపేదలకు ఎంతో మేలు

కొండపాక, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త సీఎం సహాయనిధి నిరుపేదలకు ఎంతో మేలు చేస్తుందని ఆర్‌బిఎస్ మండల కో అర్డినేటర్ ర్యాగల్ల దుర్గయ్య అన్నారు. అంకిరెడ్డిపల్లిలో సీఎం సహాయనిధి చెక్కులను దేవర నవ్యకు రూ॥ 60 వేల, మాండవ నర్సింలుకు రూ॥ 20 వేల, చేట్లపల్లి రేణుకకు రూ॥ 20 వేల చెక్కును అందించారు. నిరుపేదలను ఆర్థికంగా అదుకోవడానికి ప్రభుత్వం అసుపత్రి ఖర్చులను అందిస్తుందన్నారు. చెక్కులు మంజూరి చేయించిన మంత్రి హరీష్‌రావుకు కృతజ ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బడేకోల్ నర్సింలు, పిఎసిఎస్ డైరెక్టర నల్మాస్ వెంకటేశం, వార్డు సభ్యుడు గాలి బాలయ్య, నాయకులు రాసుల నరేందర్, యాదంరావు, తెలు యాదగిరి, లక్ష్మారెడ్డి, అకుల ప్రధీప్, రవి, అనందం, లింగం, లక్ష్మణ్, నరసయ్య, ప్రభాకర్, చంద్రం, ప్రవీణ్ పాల్గొన్నారు.



సార్వజనిక్ గణేష్ ఉత్సవ కమిటి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## మతసామరస్యానికి ప్రతీక జహీరాబాద్

### గణేశ నిమర్జన ఉత్సవాల్లో ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త: జహీరాబాద్ నియజకవర్గ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. గురవారం రాత్రి గణేష నిమర్జనోత్సవం సందర్భంగా పట్టణంలోని జాతీయ రహదారిపై సార్వజనిక్ గణేష ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో భవాని మందిరం చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన స్వాగతోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు అన్ని మతాల పండగలను కలిసి కట్టుగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఉత్తమంగా ఎంపికైన గణేశ విగ్రహాల మండపాల నిర్వాహ కులకు బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో సార్వజనిక్ ఉత్సవ కమిటి అధ్యక్షులు అల్లాడి వీరేశం, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, రాష్ట్ర ఐడిసి, ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌లు మహ్మద్ తన్వీర్, వై నరోత్తం, డిసిఎంఎస్ చైర్మన్ మల్కా పురం శివకుమార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త, మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్, ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, హిందూ సంఘా ల నాయకులు గుండప్ప, విజయ్‌కుమార్, మురళీకృష్ణగౌడ్, సాయిరెడ్డి విఠల్‌రెడ్డి, బంటు రామ కృష్ణ, తట్టు నారాయణ యాదవ్, సయ్యద్ మోహియొద్దిన్, వెంకటేశం, రంగ అరుణ్, మోతిరాం, నీల వెంకటేశం, రాజశేఖర్, వైజ్యనాథ్, బిజి సందీప్ పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవానికి కాటన్ మార్కెట్ సిద్ధం

### -ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్



పత్తి మార్కెట్ వద్ద మాట్లాడుతున్న మాదాసు శ్రీనివాస్

గజ్వేల్, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త): గజ్వేల్ పట్టణంలోని ఔటర్ రింగ్ రోడ్డు పక్కన నూతనంగా నిర్మిస్తున్న పత్తి మార్కెట్ పనులను మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ శుక్రవారం మార్కెట్ కమిటీ డైరెక్టర్లతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ 3వ తేదీన మంత్రి హరీష్‌రావు చేతులమీదుగా కాటన్ మార్కెట్ ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సిఎం కెసిఆర్ నేతృత్వంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అధునాతన హంగులతో వ్యవసాయ మార్కెట్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మించగా నేడు వాణిజ్య పంటల పరంగా రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని కాటన్ మార్కెట్‌ను నిర్మిస్తున్నారన్నారు. వచ్చేనెల 3వ తేదీన ప్రారంభోత్సవం సందర్భంగా రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కాటన్ మార్కెట్ నిర్మించడం నియోజకవర్గ రైతుల అదృష్టమని, రాష్ట్రంలో రైతులు పండించే పత్తి పంటకు దేశంలో అత్యంత నాణ్యమైనదిగా గుర్తింపు ఉందని, పత్తిని ఉత్పత్తి చేసే ప్రాంతాలలో తెలంగాణ ముందు వరుసలో ఉందన్నారు. అత్యంత నాణ్యతతో కూడిన తెలంగాణ పత్తికి అంతర్జాతీయంగా డిమాండ్ కల్పించేందుకు సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కువ విస్తీర్ణంలో పత్తి సాగు చేస్తున్న రెండవ రాష్ట్రంగా తెలంగాణ ఉందని, దానికి అనుగుణంగానే గజ్వేల్‌లో పత్తి మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. పత్తి మార్కెట్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, పత్తి మార్కెట్ ఏర్పాటుకు కృషి చేసిన సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, కార్యదర్శి జాన్‌వెస్లీ, డైరెక్టర్లు మహిపాల్, భాస్క ర్‌రెడ్డి, నర్సింలు, యాదగిరి, బాలకిషన్, మతీన్, ప్రవీణ్, రూబెన్, నాయకులు సాయిరెడ్డి, రమేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## మహిళ బిల్లుతో బీసిలకు ఒరిగిందేమి లేదు

కొండపాక, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త గత పది రోజుల క్రితం అత్యవసర పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టిన మహిళా బిల్లు వల్ల అగ్రవర్ణాలకు తప్ప బీసి మహళలకు ఒరిగేదేమి లేదని బీసి సంఘం జిల్లా అధ్యక్షుడు కందూరి ఐలయ్య అన్నారు. లకుడారంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన మహిళలకు రాజకీయాల్లో 33 శాతం రిజర్వేషన్ల బిల్లు వల్ల బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. 33 శాతం మహిళ రిజర్వేషన్లలో సబ్ కోట ఉంటేనే బీసి మహిళలకు న్యాయం జరుగుతుందన్నారు. 33 శాతంతో కొంత మందే లాభం పొందడనికి కుట్రలు చేస్తున్నరన్నారు. అగ్రవర్ణల వారు మహిళలను అడ్డుపెట్టుకొని మహిళ బిల్లుతో రాజకీయాలు చేస్తున్నారని మండి పడ్డారు. తెలంగాణలో రాజయాలు చేయలనుకొనే వారు సీఎం కేసీఆర్‌ను తట్టుకొవడం కష్టమన్నారు. తెలంగాణలో అమలయ్యే సంక్షేమ, అభివృద్ధి పథకాలే సీఎం కేసీఆర్‌ను గజ్వేల్‌లో తిరిగి గెలిపిస్తాడని ధీమా వ్యక్తం చేశారు.

## పార్సల్‌కు ప్లాస్టిక్ కవర్లు వినియోగించవద్దు

### -మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న



హోటల్ యాజమాన్యంతో మాట్లాడుతున్న ఆకుల రజితవెంకన్న

హుస్నాబాద్, సెప్టెంబరు29, ప్రభాతవార్త హోటల్ల నుండి పార్సల్ తీపువెల్లే వినియోగదారులకు యాజమాన్యం ప్లాస్టిక్ కవర్లు వినియోగించవద్దని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. శుక్రవారం రోజున స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని హోటల్‌లలో యాజమాన్యాలకు ఆహారం, స్వచ్ఛత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హోటల్‌ల యాజమాన్యం హోటల్‌లతో పాటు తమ పరిసరాలను సైతం పరిశుభ్రంగా ఉంచుకుంటే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. ప్లాస్టిక్ బదులుగా స్టీల్‌ను ఎక్కువ వాడుకలో తీసుకురావాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనవాస్‌రెడ్డి, కౌన్సిలర్లు స్వర్ణలత, శానిటరీ ఇన్స్‌పెక్టర్ ఎల్లం, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రవికుమార్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మేరీ మట్టి మేరా దేశ్

కొండపాక, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త లకుడారం గ్రామంలో మేరి మట్టి మేరా దేశ్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకుడు కందూరి ఐలయ్య, ఎస్ఎంసి చైర్మన్ భూపాల్, పాఠశాల హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కంకనాల మల్లేశం, మైనార్టీ నాయకుడు అక్బర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో సైతం మేరీ మట్టి మేరా దేశ్ కార్యక్రమం నిర్వహించారు.



మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న కొండల్‌రెడ్డి

## ప్రభుత్వ పథకాలపై ప్రజాప్రతినిధులకు అవగాహన

కంది, సెప్టెంబరు 29, ప్రభాతవార్త: మండల కేంద్రమైన కందిలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపిపి అధ్యక్షులు సరళ పుల్లారెడ్డి అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ విశ్వప్రసాద్, తహసీల్దార్ విజయలక్ష్మి, ఆయా శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

## 100 శాతం విద్యార్థుల హాజరు ఉండాలి

### -ఉపాధ్యాయులకు ఎంఈఓ అంజయ్య సూచన




రిజిష్టర్‌లను పరిశీలిస్తున్న ఎంఈఓ డి అంజయ్య

సంగారెడ్డి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త: ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో వంద శాతం విద్యార్థులు హాజరు అయ్యేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తమ వంతు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఎంఈఓ డి అంజయ్య సూచించారు. ఉమ్మడి పుల్కల్ మండలంలోని చక్రియాల్, ఈసోజిపేట, గొంగులూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను ఎంఈఓ అంజయ్య శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ప్రతి విద్యార్థికి ఫేసియల్ రికగ్నిషన్ సిస్టం (ఎఫ్‌ఆర్‌ఎస్) అన్ని పాఠశాలల్లో పూర్తి చేసి విద్యార్థులను ఆన్‌లైన్‌లో ఎఫ్‌ఆర్‌ఎస్ పంపాలన్నారు. మధ్యాహ్న భోజనం, ఎఫ్‌ఎల్‌ఎన్ తొలి మెట్టు గురించి ఆరా తీశామన్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు బాలరాజు గౌడ్, జగదీశ్వరి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగప్ప, సిఆర్‌పి వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జోగిపేటలో ఘణంగా జైనుల దశలక్షన్ పర్వ్



జైనమందిరంలో పూజలు చేస్తున్న భక్తులు

సంగారెడ్డి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: జోగిపేటలో జైనులకు ప్రత్యేకమైన దశలక్షన్ పర్యాషన్ పర్వ్ వేడుకలు గత పదిరోజులుగా ఘణంగా నిర్వహించారు. స్థానిక జైనమందిరంలో ఈ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ నెల 19 నుంచి వేడుకలు ప్రారంభం అవగా శుక్రవారంనాడు ముగిసాయి. భాద్రపద మాసంలో వచ్చే దశలక్షణ పండుగ సందర్భంగా జైనులు ఉపవాసాలు, పూజలతో గడుపుతారు. దీనివల్ల మనిషిలోని కోపం, దురాశ, అనుబంధం, అసూయ తదితర రుగ్మతల నుంచి విముక్తి లభిస్తుందని వారు భావిస్తారు. ఈ పదిరోజుల కార్యక్రమంలో కిషన్, ప్రసాద్‌జైన్, మనోహర్‌ప్రసాద్‌జైన్, ఇంగోలి వర్ధమాన్‌జైన్, శ్రీనివాస్‌జైన్, దిలీప్‌కుమార్‌జైన్, సంతోష్‌జైన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహ్మద్ ప్రవక్త జయంతి వేడుకలు



మహ్మద్ ప్రవక్త జయంతి సందర్భంగా ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

హుస్నాబాద్, సెప్టెంబరు29, ప్రభాతవార్త మహ్మద్ ప్రవక్త మిలాద్ ఉన్‌నబి జయంతి వేడుకలు శుక్రవారం రోజున పట్టణంలోని జామా మసీదులో ముస్లీం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మసీదు ఆధ్వర్యంలో 500ల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మత గురువు అందరి దేవుడు ఒక్కడే అని మానవాలి అంతా సమానమేనన్నారు. పుట్టుక తీర్య మనిషి వంశం, ఆస్తిలు అంటూ అందులోఓని కొట్టుమిట్టాడుతున్నారని భగవంతుని విషయంలో ఇవి దేనికి పనికిరావన్నారు. ఈ కార్యక్రమంలో కమిటి అధ్యక్షులు ఎండ బాషుమియా, ప్రధాన కార్యదర్శి ఎండి హస్సన్, దస్తగిరి, షబీర్, ముంతాజ్, ఆషరీఫ్, మహిర్, సోహెల్, అక్బర్, సయ్యద్ పాషా, అబ్జల్ పాషా, అంజద్, కమల్‌సాబ్, అప్సర్, రఫీపాషా, ఆరిఫ్, ఇంతియాజ్, రఫీ, ఫయాజ్, రఫీ, అబ్దుల్లా, మౌలానా, యునుస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## చెల్లెలి జ్ఞాపకార్థం విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త): మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామానికి చెందిన భూమల్ల బాల్‌లక్ష్మి ఇటీవల అకాల మరణం చెందడంతో బాల్‌లక్ష్మి అన్న అశోక్ తన చెల్లెలు జ్ఞాపకార్థంగా శుక్రవారం చాట్లపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు కావ్య దర్గయ్య మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పర్చుకొని విద్యనభ్యసించాలని అన్నారు. గ్రామానికి చెందిన బాల్‌లక్ష్మి క్షణికావేశంలో అకాల మరణం చెందడం బాధాకరమని, గ్రామంలోని యువత, విద్యార్థులు తల్లిదండ్రులు మందలించారని క్షణికావేశానికి పోయి ప్రాణాలను పోగొట్టుకోవద్దని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు చెప్పుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ సయ్యద్ అజాం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాధవరెడ్డి, ఉపాధ్యాయులు రవి, నాయకులు భూమల్ల రాజు, రవి, బాల్‌రాజు, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.